


RNI - TELTEL/2023/87644

# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక

**విలేకరులు కావలెను**

తెలంగాణ &ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు -ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు
-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:-
9705770909 సంప్రదించండి.

సంచిక : 246 | సంపుటి : 3 | తెలంగాణ | ఆంధ్రప్రదేశ్ | శనివారం | 27-12-2025 పేజీలు-8 | వెల: రూ. 5.00



## బాలల సృజనాత్మకతకు బాల పురస్కార్

- రాష్ట్రపతి చేతుల మీదుగా 20 మంది బాలలకు అందజేత
- తెలంగాణలో విశ్వనాథ్, ఏపీలో శివానికి అవార్డు

న్యూఢిల్లీ-
బాలల సృజనాత్మకతకు పురస్కారాలు లభించాయి. విజ్ఞాన్ భవన్‌లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో 'ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల్ పురస్కార్' ప్రదానోత్సం జరిగింది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చిన్నారులకు అవార్డులను ప్రదానం చేశారు. ధైర్య సాహసాలు, కళలు, సంస్కృతి, పర్యావరణం, ఇన్నోవేషన్స్, సైన్స్ అండ్ టెక్నాలజీ, క్రీడలు అనే ఆరు విభాగాల్లో సృజనాత్మకత చూపించిన 20 మంది బాలలకు ఈ పురస్కారాలను అందజేశారు. తెలంగాణలోని మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాకు చెందిన విశ్వనాథ్ కార్తికే పడకంటి స్పోర్ట్స్ విభాగంలో బాల పురస్కార్ అందుకున్నారు. విశ్వనాథ్ ఎలాంటి పర్వతాలనైనా అవలీలగా ఎక్కేస్తాడు. ఆయన సాహసానికి ఈ అవార్డు వరించింది. ఆంధ్రప్రదేశ్‌లో ని అన్నమయ్య జిల్లాకు చెందిన శివాని హౌసురు ఉప్పర స్పోర్ట్స్ విభాగంలో బాల పురస్కార్ అందుకున్నారు. వికలాంగురాలైన ఆమె పారా అథ్లెట్లు. షాట్ పుట్, జావెలిన్ త్రోలో అంతర్జాతీయ, జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయి క్రీడల్లో ఎనిమిదికిపైగా మోడల్స్ సాధించారు. కరెంట్ షాక్ నుంచి ఓ బాలుడిని కాపాడబోయి ప్రాణాలు కోల్పోయిన ఎనిమిదేళ్ల చిన్నారి వ్యోమ ప్రియ (కోయంబత్తూరు,

-మిగతా 2 లో

# నీళ్లపై నిగ్గు తేలుద్దాం

### జిల్లాలు, ప్రాజెక్టుల వారీగా సిద్ధంకండి

- ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలకు సీఎం దిశా నిర్దేశం
- ఒకటిన ప్రజాభవన్‌లో మంత్రి ఉత్తమ్ పవర్ పాయింట్ ప్రజంటేషన్
- రెండున కృష్ణా జలాలు, మూడున గోదావరిలో వాటాలపై అసెంబ్లీలో చర్చ



**హైదరాబాద్ - డిసెంబర్ 26 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
రాష్ట్రానికి సంబంధించిన నీటి వాటాలపై ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ అవాస్తవాలు, అసత్యాలు ప్రచారం చేస్తోన్న నేపథ్యంలో ఈనెల 29 నుంచి ప్రారంభమయ్యే అసెంబ్లీ సమావేశాల్లో ఆ పార్టీపై ఎదురుదాడికి దిగాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తమ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు దిశా నిర్దేశం చేశారు. కృష్ణా, గోదావరి బేసిన్లలో తెలంగాణకు న్యాయంగా దక్కాల్సిన నీటి వాటాలు, బీఆర్ఎస్ హయాంలో జరిగిన ఒప్పందాలపై అంకెలు, సంఖ్యలు, గణాంకాలతో సిద్ధం కావాలని ఆయన ఆదేశించారు.

-మిగతా 2 లో



## ఎప్పటికైనా సొంతింటికి వెళ్లాల్సిందే

- ఢిల్లీ నాయకత్వం పిలుపుకోసం ఎదురు చూస్తున్నా
- గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్

**హైదరాబాద్,- డిసెంబర్ 26 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఎమ్మెల్యే రాజాసింగ్ మళ్లీ వార్తల్లోకి వచ్చారు. ఎప్పికైనా సొంతింటికి వెళ్లక తప్పదని చెప్పారు. ఒక కుటుంబంలో నలుగురు అన్నదమ్ములు ఉండి, ఒక అన్నయ్య గొడవపడి ఇంటి నుంచి వెళ్లిపోతే.. ఏదో ఒక రోజు అతను ఇంటికి తిరిగి రావాల్సి ఉంటుందన్నారు. అలాగే తాను కూడా ఈ రోజు కాకపోయినా రేపైనా తన ఇంటికి తిరిగి వెళ్లాల్సి ఉంటుందని చెప్పారు. అయితే ఆ శుభ సమయం ఎప్పుడు వస్తుందో చెప్పలేనంటూ దాటవేశారు. తాను బీజేపీకినిజమైన సైనికుడిని అని తెలిపారు. ఢిల్లీ లేదా రాష్ట్ర నాయకులు తనను పిలిచిన రోజున తిరిగి పార్టీలోకి వస్తానని తేల్చి

-మిగతా 2 లో

## బీఆర్ఎస్ పార్టీ టైర్ పంక్చర్ అయ్యింది



- గజ్వేల్ నియోజకవర్గంలోనే సర్పంచ్‌లు గెలవలేదు
- కేటీఆర్‌కు అందుకే గుబులు పట్టుకుంది
- మంత్రి వివేక్ వెంకటస్వామి ఎద్దేవా

**మెదక్, - డిసెంబర్ 26 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
బీఆర్ఎస్ పార్టీ టైర్ పంక్చర్ అయ్యిందని మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. అందుకే కేసీఆర్ పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్నారని విమర్శించారు. మెదక్ జిల్లా పర్యటనలో ఉన్న మంత్రి.. గజ్వేల్ లో తొంబైకి పైగా స్థానాల్లో కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థులు సర్పంచులుగా గెలిచారని అన్నారు. దీంతో కేసీఆర్ గుండెల్లో గుబులు మొదలైందని ఎద్దేవా చేశారు. ఓటమిని భరించలేక తోలు తీస్తా అని కాంగ్రెస్ పార్టీ మీద విమర్శలకు దిగుతున్నారని అన్నారు. కేసీఆర్ తనను గెలిపించిన గజ్వేల్ ప్రజల

-మిగతా 2 లో

## నైజీరియాపై అమెరికా భీకరదాడులు

- ఐఎస్ ఉగ్రవాదులే లక్ష్యం : ట్రంప్
- ఆ దేశంలోని క్రైస్తవులపై జరుగుతున్న హింసను అరికట్టడంలో భాగంగా ఈ దాడులు
- ఈ ఊచకోతలు ఆపకపోతే నరకం చూపిస్తానని గతంలోనే హెచ్చరించా
- ఈ హత్యాకాండ కొనసాగితే.. తమ దాడులు కూడా జరుగుతూనే ఉంటాయన్న ట్రంప్



అబూజ
: నైజీరియాలో ఇస్లామిక్ స్టేట్ ఉగ్రవాదులు(ఐఎస్) లక్ష్యంగా అమెరికా భారీగా దాడులు ప్రారంభించింది ఆ దేశంలోని క్రైస్తవులపై జరుగుతున్న హింసను అరికట్టడంలో భాగంగా ఈ చర్యలు తీసుకున్నట్టు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన ట్రూత్ సోషల్ వేదికగా పోస్టు పెట్టారు. "నైజీరియాలో ఐఎస్ ఉగ్రవాదులపై యూఎస్ శక్తిమంతమైన దాడులు ప్రారంభించింది. ప్రధానంగా అమాయకులైన క్రైస్తవులను లక్ష్యంగా చేసుకుని దారుణంగా చంపుతున్నవారిపై ఇవి జరిగాయి. ఈ ఊచకోతలు ఆపకపోతే నరకం చూపిస్తానని

-మిగతా 2 లో

## మా అయ్య మొగోడు.. తెలంగాణ తెచ్చిన మొనగాడు

- మా అయ్య పేరు బరాబర్ చెప్పకుంటా
- రేవంత్ రెడ్డి చిట్టినాయుడు కాదు.. భీమవరం బుల్లోడు
- దమ్ముంటే ఇంగ్లీష్, హిందీ, ఉర్దూ నేర్చుకో
- ఢిల్లీకి సంచులు మోసి పదవి కాపాడుకోవడం కాదు
- ఇచ్చిన హామీలను అమలు చేసి చూపాలి
- బిఆర్ఎస్‌లో ఉంటే ఆరికెపూడి ఎక్కడికి పోయినట్లు
- సిఎం రేవంత్‌కు కెటిఆర్ సవాల్




**హైదరాబాద్ - డిసెంబర్ 26 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కేసీఆర్ ఒక్క ప్రెస్‌మీట్‌కు సీఎం రేవంత్ రెడ్డికి ముచ్చెమటలు పట్టాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఇక కేసీఆర్ అసెంబ్లీకి వస్తే రేవంత్ రెడ్డి గుండె ఆగి చస్తాడని ఎద్దేవా చేశారు. హైదరాబాద్‌లోని శేరిలింగంపల్లి నియోజకవర్గం అల్విన్ డివిజన్‌కు చెందిన కాంగ్రెస్ నాయకుడు దోసల అనిల్ బీఆర్ఎస్ పార్టీలో చేరారు. తెలంగాణ భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో కేటీఆర్ ఆయనకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి

-మిగతా 2 లో



## పిల్లలకు సోషల్ మీడియాను నిషేధించాలి..

- ఆస్ట్రేలియా మాదిరిగా ఓ చట్టాన్ని చేయండి
- కేంద్ర ప్రభుత్వానికి మద్రాస్ హైకోర్టు సలహా

చెన్నై-
పదహారేండ్ల లోపు బాలలు సామాజిక మాధ్యమాలను వాడకుండా ఆస్ట్రేలియా ప్రభుత్వం నిషేధం విధించిందని, అటువంటి చట్టాన్ని మన దేశంలో కూడా తేవడం గురించి ఆలోచించాలని కేంద్ర ప్రభుత్వానికి మద్రాస్ హైకోర్టు సలహా ఇచ్చింది. ఇటువంటి చట్టం అమల్లోకి వచ్చే వరకు బాలలకు అవగాహన కల్పించేందుకు ప్రచారాన్ని వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించింది. హైకోర్టు మధురై ధర్మాసనం ఈ ఆదేశాలు ఇచ్చింది.సామాజిక మాధ్యమాల్లో పోర్నోగ్రఫిక్ కంటెంట్ బాలలకు సులువుగా అందుబాటులో ఉంటున్నదని ఆరోపిస్తూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్)పై ధర్మాసనం విచారణ జరిపింది. ఆస్ట్రేలియా ఈ చట్టాన్ని డిసెంబర్ 10న తీసుకొచ్చినట్లు ఈ పిల్ తెలిపింది. మొబైల్ ఫోన్‌లో 'పేరెంటల్ విండోస్'ను పెట్టడం వల్ల బాలలకు పోర్నోగ్రఫిక్ కంటెంట్ అందుబాటులో ఉండటాన్ని నియంత్రించవచ్చునని పేర్కొంది

# ప్రజల్లోకి వెళదాం

### అసెంబ్లీలో ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిలదీయాలి



- తెలంగాణకు మొదటి నుంచి కాంగ్రెస్ వ్యతిరేకమే
- మహబూబ్‌నగర్, నల్లగొండ, రంగారెడ్డి జిల్లాల్లో బహిరంగ సభలు
- ఫామ్‌హౌస్‌లో నేతలతో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సమావేశం

**హైదరాబాద్ –- డిసెంబర్ 26 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
తెలంగాణ రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయంపై ప్రశ్నించాల్సిందేనని బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ఆ పార్టీ నేతలకు పిలుపునిచ్చారు. శుక్రవారం సాయంత్రం ఎర్రవెల్లి ఫామ్‌హౌస్‌లో బీఆర్ఎస్ పార్టీకి చెందిన కొంతమంది సీనియర్ నేతలతో కేసీఆర్ సమావేశమయ్యారు. ఈ సమావేశానికి కేటీఆర్, హరీశ్‌రావుతో పాటు ఉమ్మడి మహబూబ్ నగర్, రంగారెడ్డి, నల్లగొండ జిల్లాకు చెందిన నేతలు హాజరైనట్టు తెలిసింది. అర్ధరాత్రి వరకు ఈ సమావేశం కొనసాగింది. పార్టీ నేతల నుంచి అందిన సమాచారం ప్రకారం పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుకు

-మిగతా 2 లో

## రేవంత్ మెరిట్ కోటా సీఎం కేటీఆర్ మేనేజ్‌మెంట్ కోటా మంత్రి



- కేసీఆర్ పిట్టకథలు చెప్పి ర్నాష్టాన్ని దోచాడు
- కంటోన్మెంట్, జూబ్లీహిల్స్‌లో ప్రజలు బుద్ధి చెప్పారు
- కేటీఆర్ ఇకనైనా విమర్శలు మాని నిర్మాణాత్మకంగా పనిచేయాలి
- భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఎద్దేవా

**హైదరాబాద్, -- డిసెంబర్ 26 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
రేవంత్ రెడ్డి మెరిట్ కోటాలో సీఎం అయితే... నువ్వు మేనేజ్‌మెంట్ కోటాలో రాజకీయాల్లోకి వచ్చావంటూ కేటిఆర్‌ను ఉద్దేశించి ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బుద్ధి, జ్ఞానం లేకుండా మాట్లాడుతున్నారని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలకు భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి శుక్రవారం హైదరాబాద్‌లో కౌంటర్ ఇచ్చారు. అదే కోటాలో వచ్చి సిరిసిల్ల ఎమ్మెల్యే అయి..

-మిగతా 2 లో

## రౌడీయిజం చేస్తే రాష్ట్ర బహిష్కరణే

- రప్పారప్పా అంటూ జంతుబలులు..రక్తాభిషేకాలా
- ఇలాంటి దుర్మార్గాలను సహించబోం
- జిల్లా పోలీస్ కార్యాలయం ప్రారంభంలో చంద్రబాబు




**తిరుపతి,- డిసెంబర్ 26 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
హత్య చేసే వారికి పోస్ట్‌మార్టం తప్పదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గట్టిగా హెచ్చరిక ఇచ్చారు. శుక్రవారం నాడు జిల్లా పోలీస్ కార్యాలయాన్ని సీఎం ప్రారంభించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. రాజకీయ ముసుగులో చేసే నేరాలు అంగీకరించేది లేదన్నారు. పోలీసులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వైసీపీ హయాంలో మళ్ళీ రౌడీయిజం పెరిగిందని...

-మిగతా 2 లో

## ఎప్పటికైనా సొంతింటికి వెళ్లాల్సిందే

మొదటి తరువాయి

చెప్పారు. ఇంతకు ముందు కూడా తాను ఇదే అభ్యర్థన చేశానని.. ఇప్పుడు కూడా అదే అభ్యర్థన చేస్తున్నానని చెప్పారు. అసెంబ్లీలో స్వేచ్ఛ కల్పించాలని, ప్రతి ఎమ్మెల్యే, ప్రతి ఎంపీకి వారి నియోజకవర్గంలో స్వేచ్ఛ ఇవ్వాలని.. అప్పుడే బీజేపీ భవిష్యత్తులో అధికారంలోకి రాగలదని రాజాసింగ్ అన్నారు. ఈరోజు కాకపోయినా రేపైనా తనకు ఢిల్లీ పెద్దల నుండి లేదా రాష్ట్ర పెద్దల నుంచి పిలుపు వస్తుందని ఖచ్చితంగా తెలుసని చెప్పారు. వారి నుంచి ఫోన్ వస్తే.. తాను ఒకటే ఒక రిక్వెస్ట్ చేస్తానని అన్నారు. తమకు పార్టీ పెద్ద నాయకులు నుంచి స్వేచ్ఛ ఇవ్వండి అని కోరతానని చెప్పారు. అలా స్వేచ్ఛ ఇచ్చిన తర్వాత.. బీఆర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎం పార్టీలతో తాము ఏ విధంగా యుద్ధం చేస్తామో అంతా చూస్తారని రాజాసింగ్ పేర్కొన్నారు. ఎమ్మెల్యే రాజాసింగ్ కొంతకాలం క్రితం బీజేపీకి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. అప్పటి నుంచి ఆయన ఏ పార్టీలో చేరకుండా ఒంటరిగానే ఉన్నారు. అయితే ఇటీవల ఆయన తిరిగి మళ్లీ బీజేపీలో చేరతారంటూ ఊహాగానాలు వస్తున్నాయి. ఈ విషయమై ఆయన..పార్టీ అగ్రనేతలతో చేసిన చర్చలు సఫలమైనట్లు కూడా తెలుస్తోంది. నెల రోజుల్లో ఆయన కాషాయ కండువా కప్పుకోవచ్చనే వార్తలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో రాజాసింగ్ వ్యాఖ్యలు సంచలనం కలిగిస్తున్నాయి.

## నీళ్లపై నిగ్గు తేలుద్దాం

మొదటి తరువాయి

ఈ ప్రిపరేషన్‌లో భాగంగా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతోపాటు ఎంపీలకు కూడా పవర్ పాయింట్ ప్రజంటేషన్ (పీపీటీ) ఇప్పించాలని సీఎం నిర్ణయించారు. ఆ మేరకు అన్ని వివరాలను తెప్పించాలని నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని ఆయన కోరారు. ప్రజా ప్రతినిధులకు అర్థమయ్యేలా సూటిగా, స్పష్టంగా, విడమరిచి చెప్పాలని ఆయన మంత్రికి విజ్ఞప్తి చేసినట్టు అధికార పార్టీ వర్గాలు తెలిపాయి. సీఎం సూచనల మేరకు కొత్త ఏడాది ప్రారంభం రోజైన జనవరి ఒకటిన హైదరాబాద్ బేగంపేటలోగల ప్రజా భవన్‌లో మంత్రి ఉత్తమ్ పీపీటీ ఇవ్వనున్నారు. ఈ కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు ప్రజాభవన్ అధికారులు తెలిపారు. పీపీటీకి విధిగా హాజరు కావాలంటూ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలకు ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి ఇప్పటికే ఆదేశాలు వెళ్లాయి. జనవరి ఒకటిన షరా మామూలుగా ఉండే పార్టీలు, వేడుకలకు వెళ్లాల్సి ఉంటుందని, అందువల్ల ఆ రోజు కాకుండా మరో రోజు పీపీటీ ఇవ్వాలంటూ పలువురు ప్రజా ప్రతినిధులు కోరినప్పటికీ సీఎం తిరస్కరించారని సమాచారం. అసెంబ్లీలో సీరియస్‌గా చర్చించాల్సిన అంశం కాబట్టి, జనవరి ఒకటిన ఎవ్వరికీ మినహాయింపునిచ్చేది లేదని ముఖ్యమంత్రి స్పష్టం చేసినట్టు తెలిసింది. కాగా జనవరి 2న కృష్ణా జలాలపై, 3న గోదావరి జలాలపై శాసనసభలో సుదీర్ఘంగా చర్చించనున్నారు. ఈ చర్చలను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రారంభిస్తారు. సీఎం రేవంత్ రెడ్డి చర్చలో పాల్గొంటూ అనేక విషయాలను సోదాహరణంగా వివరించనున్నారు. ఈ క్రమంలో అసెంబ్లీ హీటెక్కటం ఖాయంగా కనబడుతోంది. కాగా ఈనెల 29న శాసనసభ, మండలి శీతాకాల సమావేశాలు ప్రారంభం కానున్న సంగతి తెలిసిందే. ఆ రోజు కార్యకలాపాల తర్వాత జనవరి ఒకటికి ఉభయ సభలు వాయిదా పడనున్నాయి.

## బాలల సృజనాత్మకతకు బాల పురస్కార్

మొదటి తరువాయి

తమిళనాడు) తరపున ఆమె తల్లి అర్చనా శివరామకృష్ణన్ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా కుమార్తెను గుర్తు చేసుకుంటూ ఆమె భావోద్వేగానికి గురయ్యారు. నదిలో ఈత కొడుతున్న సమయంలో తోటి స్నేహితుడిని కాపాడే సమయంలో తన ప్రాణాలను విడిచిన బీహార్‌లోని కైమూర్ జిల్లాకు చెందిన కమలేశ్‌కుమార్, ఆపరేషన్ సిందూర్ సమయంలో సైనికులకు మంచినీరు, పాలు, టీ, లస్సీ వంటివి అందిస్తూ బాసటగా నిలిచిన పదేండ్ల బాలుడు శ్వాన్ సింగ్ (ఫిరోజ్‌పూర్, పంజాబ్) అవార్డును అందుకున్నారు.బీహార్‌కు చెందిన వైభవ్ సూర్యవంశీ, ఆగ్రాకు చెందిన అజయ్ రాజ్, మహారాష్ట్రకు చెందిన అరవ్ అనుప్రియ మహర్షి సహా మరికొంతమంది చిన్నారులు ఈ పురస్కారాలు అందుకున్న వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అవార్డు అందుకున్న చిన్నారులు, వారి తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు. వారి సాహసాలు, విజ్ఞానం దేశానికి గర్వకారణమని ఆమె ప్రశంసించారు. ఈ అవార్డులు దేశవ్యాప్తంగా ఉన్న చిన్నారులందరికీ స్ఫూర్తినిస్తాయని తెలిపారు. బాలలు దేశభక్తి, ఉన్నత ఆదర్శాలతో నిండి ఉన్నప్పుడే ఒక దేశం గొప్పతనం కచ్చితంగా ఉంటుందని పేర్కొన్నారు. ఏడేండ్ల చిన్నారి వాకా లక్ష్మీ ప్రాగ్నిక వంటి ప్రతిభావంతులైన బాలలలతోనే దేశం ప్రపంచ వేదికపై చెస్ పవర్‌హౌస్‌గా పరిగణించబడుతుందని అన్నారు. తమ ధైర్యం, తెలివితేటలతో ఇతరుల ప్రాణాలను కాపాడిన అజయ్ రాజ్, మహమ్మద్ సిదాన్ వారు ప్రశంసలకు అర్హులన్నారు. తొమ్మిదేండ్ల చిన్నారి వ్యోమ ప్రియ, పదకొండేండ్ల ధైర్యవంతుడైన బాలుడు కమలేశ్ కుమార్ తమ ధైర్యంతో ఇతరుల ప్రాణాలను కాపాడుతూ ప్రాణాలు కోల్పోయారన్నారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో పదేండ్ల శ్రవణ్ సింగ్ తన ఇంటికి సమీపంలోని సరిహద్దులో ఉన్న సైనికులకు క్రమం తప్పకుండా నీరు, పాలు, లస్సీని అందించాడని తెలిపారు. కాగా, వికలాంగురాలైన శివాని హౌసురు ఉప్పర ఆర్థిక, శారీరక పరిమితులను అధిగమించి క్రీడా ప్రపంచంలో అసాధారణ విజయాలు సాధించిందన్నారు. అత్యంత పోటీతత్వం, ప్రతిభతో నిండిన క్రికెట్ ప్రపంచంలో వైభవ్ సూర్యవంశీ తనకంటూ ఒక పేరు తెచ్చుకున్నాడని, అనేక రికార్డులు సృష్టించాడని తెలిపారు. అలాంటి ధైర్యవంతులు, ప్రతిభావంతులైన చిన్నారులు మంచి పనులు చేస్తూనే ఉంటారని, దేశ భవిష్యత్తును ఉజ్వలంగా మారుస్తారని ఆమె కొనియాడారు.ప

## నైజీరియాపై అమెరికా భీకరదాడులు

మొదటి తరువాయి

గతంలోనే హెచ్చరించా. నా హెచ్చరికలను వారు పట్టించుకోలేదు. ఇప్పుడు అనుభవిస్తున్నారు. రాడికల్ ఇస్లామిక్ ఉగ్రవాదాన్ని సహించను" అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా చనిపోయిన ఉగ్రవాదులతో సహా అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు చెబుతున్నట్టు ట్రంప్ తెలిపారు. ఈ హత్యాకాండ కొనసాగితే.. తమ దాడులు కూడా జరుగుతూనే ఉంటాయని హెచ్చరించారు. నైజీరియా అధికారుల అభ్యర్థన మేరకు దాడులు చేసి.. పలువురు ఉగ్రవాదులను అంతం చేశామని అమెరికాకు చెందిన సైన్యాధికారి పేర్కొన్నారు. నైజీరియాలోని ఐఎస్ అనుబంధ వర్గాలు, బోకో హరామ్ అనే తీవ్రవాద సమూహం నుంచి చాలా కాలంగా అభద్రతను ఎదుర్కొంటోంది. 2020లో అమెరికా తొలిసారిగా నైజీరియాను ప్రత్యేక ఆందోళనకర దేశాల జాబితాలో పేర్కొంది. క్రైస్తవులపై జరుగుతున్న హింసను అరికట్టడానికి నైజీరియాలో సైనిక చర్యలకు ప్రణాళిక రూపొందించాలని పెంటగాన్‌ను ఆదేశించినట్టు నవంబరులో ట్రంప్ పేర్కొన్నారు.

# ప్రజల్లోకి వెళదాం

మొదటి తరువాయి



సంబంధించి తదుపరి కార్యాచరణపైనే ఎక్కువ సేపు చర్చించినట్టు తెలిసింది. ఈ నెల 29 నుంచి జరిగే అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వ నిర్లక్ష్యంపై నిలదీయాలని నేతలకు కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. అసెంబ్లీ సమావేశాల అనంతరం మూడు చోట్ల వేర్వేరుగా బహిరంగ సభలు జరపాలని నిర్ణయానికి వచ్చినట్టు సమాచారం. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రం పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరి స్తున్న వైఖరిని ప్రజలకు తెలియజేసేందుకు రాష్ట్రమంతా తిరగాలని అనుకున్నారు. ఈనెల 29న శాసనసభకు కేసీఆర్ హాజరవుతారా? లేదా? అన్నది స్పష్టత రాలేదు. హాజరవుతారు అని నాయకులు అంటున్నారు.

'పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరి కారణంగా తెలంగాణకు తీవ్ర అన్యాయం జరుగుతోంది. కాంగ్రెస్‌ది నాటి నుంచీ తెలంగాణ పట్ల ఎప్పుడు ద్రోహమే. తెలంగాణను బీఆర్ఎస్ తప్ప మరే ఇతర పార్టీ పట్టించుకోవటం లేదు.' అని నేతలతో కేసీఆర్ వ్యాఖ్యానించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిని ఎండగట్టేందుకు ప్రజల్లోకి వెళ్లాలని, తెలంగాణ నీటి హక్కులను పరిరక్షించుకునే బాధ్యత బీఆర్ఎస్‌పైనే ఉందని ఆయన తెలిపారు. తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని అసెంబ్లీ వేదికగా వివరించాలన్నారు.

## మా అయ్య మొగోడు.. తెలంగాణ తెచ్చిన మొనగాడు

మొదటి తరువాయి




సాదరస్వాగతం పలికారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. మా అయ్య మొగోడు.. తెలంగాణ తెచ్చిన మొనగాడు అని కేటీఆర్ అన్నారు. మా అయ్య పేరు బరాబర్ చెప్పుకుంటానని స్పష్టం చేశారు. నీ లెక్క సంచులు మోసుకుంటే నీ పిల్లలు చెప్పుకోరు అని విమర్శించారు. రేవంత్ రెడ్డిని కొడంగల్‌లో ఎమ్మెల్యేగా గెలవకుండా చేసే బాధ్యత మాది అని వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డి భాషను చూస్తే పిల్లలు నేర్చుకునే పరిస్థితి ఉందని అన్నారు. నేను గుంటూరులో చదువుకుంటే నీకేం బాధరా అని ప్రశ్నించారు. నేను హిందీ, ఉర్దూ, ఇంగ్లీష్ భాష నేర్చుకున్నా.... నువ్వు కూడా నేర్చుకో అని అన్నారు. నేను గుంటూరులో ఇంటర్ చదువుకున్నా.. నీ అల్లుడు ఆంధ్రోడే కదా అని ప్రశ్నించారు. ఇక చిట్టినాయుడు కాదు.. భీమవరం బుల్లోడు అని ఎద్దేవా చేశారు. పాలమూరు ? రంగారెడ్డి డీపీఆర్‌ను వెనక్కి పంపితే ఏం చేస్తున్నావని కేసీఆర్ అడిగారని తెలిపారు. 10 శాతం పనులు పూర్తి చేసి సాగునీరు ఇవ్వాలని అడిగారని పేర్కొన్నారు. కృష్ణా జలాల్లో తెలంగాణ వాటా తేల్చాలని అడిగారు.. అందులో తప్పేముందని ప్రశ్నించారు. ఇచ్చిన హామీలు అమలు చేయమంటే రేవంత్ రెడ్డికి కోపమొస్తుందని అన్నారు. ఎనుముల రేవంత్ రెడ్డి కాదు.. ఎగవేతల రేవంత్ రెడ్డి అని కేటీఆర్ విమర్శించారు. ఎన్నికలకు ముందు కల్యాణలక్ష్మి కింద ఆడబిడ్డల పెళ్లికి రూ.లక్షతో పాటు తులం బంగారం ఇస్తానని సోనియాగాంధీ మీద రేవంత్ రెడ్డి ఒట్టువేశాడని తెలిపారు. మహిళలకు రూ.2500 ఇస్తానని ప్రియాంక గాంధీ మీద ఒట్టు వేశాడని గుర్తుచేశారు. ఇవన్నీ ఎగవేసి.. ఇప్పుడు కోటి మంది మహిళలకు కోటీశ్వర్లను చేస్తానంటున్నాడని మండిపడ్డారు. కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేయాలంటే బ్జడెట్ సరిపోతుందా అని ప్రశ్నించారు. బ్యాగులు మోసి జైలుకెళ్లి.. పేమెంట్ కోటాలో ముఖ్యమంత్రి అయ్యాడని రేవంత్ రెడ్డిపై కేటీఆర్ సెటైర్లు వేశారు. ఢిల్లీకి సంచులు మోసి పదవులు కాపాడుకుంటున్నాడని ఆరోపించారు. మహిళలకు ఇస్తానన్న రూ.2500 ఎక్కడపోయాయని అడిగితే నీ గుడ్లు పీకి గోటీలు ఆడుకుంటా అంటున్నాడని మండిపడ్డారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వమంటే నీ లాగుల తొండలు ఇడుస్తా అంటున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. నేను తిట్టాలనుకుంటే మూడు భాషల్లో పొల్లుపొల్లు తిడతానని స్పష్టం చేశారు. కొడంగల్‌లో రేవంత్ రెడ్డి ఇష్టారీతిన మొరుగుతున్నాడని అన్నారు. అమ్మ గీతమ్మ రేవంత్ రెడ్డిని కట్టేయ్.. లేదంటే ఎవరినన్న కరిచేలా ఉన్నాడని విమర్శించారు.

## బీఆర్ఎస్ పార్టీ టైర్ పంక్చర్ అయ్యింది

మొదటి తరువాయి



సమస్యలు పట్టించుకోలేదు కానీ తోలు తీస్తాడంట. గతానికంటే ఎక్కువగా దుబ్బాక లో 56 స్థానాల్లో కాంగ్రెస్ గెలిచిందని అన్నారు. సిద్దిపేటలో సర్పంచ్ క్యాండిడేట్ దొరకడమే కష్టంగా ఉండేది.. కానీ ఇప్పుడు ప్రతి స్థానంలో అభ్యర్థిని పెట్టాం కొన్ని గెలిచాం అన్నారు. కార్యకర్తల కష్టం వల్లే ఇన్ని స్థానాలు గెలుపొందాం అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, సన్న బియ్యం పథకాలపై ప్రజలలో మంచి స్పందన ఉందన్నారు. పార్టీ శ్రేణులు ప్రజల్లో ఉండి వారి కష్టాలు, సమస్యలు తెలుసుకోండి. అప్పుడే నాయకుడికి ప్రజలకు మధ్య బాండింగ్ ఏర్పడుతుందన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాకు ఎక్కువ నిధులు , ఎక్కువగా ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వమని ముఖ్యమంత్రి కోరానని అన్నారు. జూబ్లీ హిల్స్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ కు బలం లేదు అన్నారు.. ఇరవై వేల ఓట్ల మెజారిటీతో గెలుపొందాం. గెలిచిన సర్పంచులందరినీ ముఖ్యమంత్రితో కలిపిస్తా.. మీ శ్రమ గొప్పది.. కాంగ్రెస్ శ్రేణుల్లో జోష్ సర్పంచ్ ఎన్నికల్లో చూపించారని వారిని అభినందించారు.

## రౌడీయిజం చేస్తే రాష్ట్ర బహిష్కరణే

మొదటి తరువాయి

అదే సరైనదని ఇంకా వాళ్ళు నమ్ముతున్నారని మండిపడ్డారు. రప్పా రప్పా... అని పోస్టర్‌లు వేసి బెదిరిస్తున్నారని ఫైర్ అయ్యారు. జంతువులను బలి ఇచ్చి, ఆ రక్తంతో పోస్టర్‌పై రక్తాభిషేకం చేయడం చూశానని.. ఇష్టారాజ్యంగా చేస్తే, ఎవరినీ వదిలి పెట్టను అంటూ హెచ్చరించారు. సోషల్ మీడియాలో కొందరు చెలరేగిపోతున్నారని.. దీన్ని అంగీకరించమని స్పష్టం చేశారు. అది ఆమోదయోగ్యం కాదన్నారు. కూటమి వాళ్ళు చేయరని.. తప్పు చేసిన వారు తప్పించుకోలేరని అన్నారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా అంతా అప్రమత్తంగా ఉండాలని.. టీటీడీ, పోలీసులు సమన్వయంతో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చూడాలని ఆదేశించారు. తిరుపతిని నేరాలు లేని సిటీగా చూడాలని... తిరుపతి ఒక ఫ్యూచర్ సిటీ అంటూ వెల్లడించారు. ఇక్కడ నోరు పారేసుకున్న, ఇష్టారాజ్యంగా చేసినా వదిలిపెట్టనని వార్న్ చేశారు. ఇక్కడే పుట్టిన తనకు, ఇక్కడి అన్ని విషయాలు తెలుసన్నారు. తిరుపతి వేంకటేశ్వరస్వామి ఉండే ప్రాంతమని... ఈ ప్రాంత పవిత్రత కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని తెలిపారు. ఇక్కడ కుప్పిగంతులు వేయాలనుకున్నా వారి ఆటలు సాగవని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.

# రేవంత్ మెరిట్ కోటా సీఎం....కేటీఆర్ మేనేజ్‌మెంట్ కోటా మంత్రి

మొదటి తరువాయి

మంత్రి అయ్యావంటూ వ్యంగ్యంగా అన్నారు. రేవంత్ రెడ్డి ఇండిపెండెంట్‌గా జడ్పీటీసీ, ఎమ్మెల్యేగా గెలిచారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా.. ఒకసారి ఎంపీగా గెలిచి.. ప్రస్తుతం సీఎం అయ్యారని వివరించారు. మెరిట్ కోటా,పేమెంట్ కోటా, మేనేజ్‌మెంట్ కోటా ఎవరిదో తెలంగాణ ప్రజలకు తెలుసునన్నారు. పీసీసీ అధ్యక్షుడుగా రేవంత్ రెడ్డి అయిన తర్వాతనే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని పేర్కొన్నారు. ఎప్పుడు అధికారం తమకే ఉంటుందని బీఆర్ఎస్ హయాంలో నియంత పాలన చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో మిమ్మల్ని రేవంత్ రెడ్డి ఓడించి ఇంటికి పంపారని చెప్పారు. 2029 అసెంబ్లీ ఎన్నికల్లో రేవంత్ రెడ్డి చేతిలో మీకు ఓటమి తప్పదని జోస్యం చెప్పారు. దమ్ముంటే రేవంత్ రెడ్డి ఛాలెంజ్ స్వీకరించాలంటూ కేటీఆర్‌ను ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఐరెన్ లెగ్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అని అభివర్ణించారు. 2024 పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి గుండుసున్నా వచ్చిందని ఎద్దేవా చేశారు. హైదరాబాద్‌లో తాను ఏదో పొడిచానని చెప్పుకున్న కేటీఆర్‌ను కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ప్రజలు ఓడగొట్టారని గుర్తు చేశారు. పిచ్చి ఆలోచనలు మానుకోవాలంటూ కేటిఆర్‌కు ఆయన హితవు పలికారు. నిర్మాణత్మక ప్రతిపక్ష పార్టీ పాత్ర పోషించాలంటూ బిఆర్ఎస్ నేతలకు సూచించారు. కేసీఆర్‌ను అసెంబ్లీకి తీసుకుని రావాలంటూ కేటీఆర్‌కు తెలిపారు. కేసీఆర్ అసెంబ్లీకి రాకపోతే ప్రధాన ప్రతిపక్ష నేత హోదాను కేటీఆర్ తీసుకోవాలని అభిప్రాయపడ్డారు. తద్వారా ప్రభుత్వానికి సలహాలు,సూచనలు ఇవ్వాలని కేటీఆర్‌కు ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి సూచించారు. తాను బూతులు మాట్లాడతానంటూ కేటీఆర్ అంటున్నారన్నారు. కట్టే, కొట్టే, తెచ్చే అనేది మీ




కుటుంబానికి వర్తిస్తుందంటూ కేటీఆర్‌కు తెలిపారు. నీళ్లు, నిధులు, నియామకాల పేరుతో తెలంగాణ ప్రజలను మీరు వంచించ లేదా? అని కేటిఆర్‌ను సూటిగా ప్రశ్నించారు. కేసీఆర్ ఉద్యమకారుడి అవతారం ఎత్తి, పిట్ట కథలు కట్టి, సీఎం పదవిని అధికారాన్ని చేపట్టి.. రాష్ట్రాన్ని అప్పుల చేసి మీ కుటుంబానికి సంపద తెచ్చారని విమర్శించారు. హైడ్రా చేస్తున్న పనుల పట్ల హైదరాబాద్ నగర ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ హయాంలో నాలాలను కబ్జాలు చేసి ఇళ్ళు నిర్మించారని.. దాంతో వానాకాలం వస్తే ఇళ్లనీ మునిగి ప్రజలకు ఆస్తి నష్టం వాటిల్ల లేదన్నారు. బీఆర్ఎస్ హయాంలో కాలనీలు, పార్కులను కబ్జాలు చేసి దండుపాళ్యం ముఠాలా దోచుకున్నారని మండిపడ్డారు. మీరు కబ్జాలు చేసి దోచుకున్న వాటిని హైడ్రా కూల్చివేస్తుందని హెచ్చరించారు.

## తెలుగుపల్లి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా

-తెలుగుపల్లి గ్రామ సర్పంచ్ చాట్ల రమాదేవిరాములు.



**దేవరకొండ డిసెంబర్ 26.(నీలగిరి ఎక్స్ ప్రెస్).**
తెలుగుపల్లి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా అని తెలుగుపల్లి గ్రామ సర్పంచ్ చాట్ల రమాదేవిరాములు అన్నారు.శుక్రవారం దేవరకొండ మండలం తెలుగుపల్లి గ్రామంలో రోడ్డు పక్కన ఉన్న పిచ్చి మొక్కల తొలగింపు కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ రమాదేవి రాములు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,స్వచ్ఛ గ్రామ పంచాయతీ గా మారుస్తా అని తెలిపారు.గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, గ్రామ వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి ముఖ్య సలహాదారుకు జన్మదిన శుభాకాంక్షలు

మైనంపల్లి సర్పంచ్ కొర్ర రాంసింగ్ నాయక్



**దేవరకొండ డిసెంబర్ 26.(నీలగిరి ఎక్స్ ప్రెస్).**
దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ సూచన మేరకు హైదరాబాద్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి ని దేవరకొండ మండలం మైనంపల్లి గ్రామ సర్పంచ్ , హైకోర్టు న్యాయవాది కొర్ర రాంసింగ్ నాయక్ మర్యాద పూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## పుస్తక ఆవిష్కరణ మహోత్సవం




**కొత్తపల్లి, డిసెంబర్ 26 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
38వ హైదరాబాద్ బుక్ ఫెయిర్‌లో మానువాడ శంకర్ రచించిన రాజు సామాజిక సేవా తత్పరుడు కథను "నిజజీవిత కథలు" పుస్తకంలో ప్రచురించి ఆవిష్కరించారు. కవి పబ్లికేషన్స్ ఈ పుస్తకాన్ని విడుదల చేయగా, కుసుమ ధర్మన్న కళాపీఠం శంకర్‌ను సన్మానించింది. బుక్ ఫెయిర్ కార్యదర్శి వాసు, కళాపీఠం అధ్యక్షురాలు కుసుమ రాధా మాట్లాడుతూ ఈ పుస్తకంలోని కథలు నిజజీవిత అనుభవాలను ప్రతిబింబిస్తూ అనేకరికి ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సంపాదకులు, కవులు, రచయితలు పాల్గొన్నారు. శంకర్‌కు లయన్స్ క్లబ్ గోల్డెన్ శాతవాహన అధ్యక్షుడు గిరిధర్ రావు, శాతవాహన కాలనీ అధ్యక్షుడు రాములు, హైకోర్టు అద్వకేట్ ప్రవీణ్ కుమార్, అనుపురం హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు విట్టల్, ఉపాధ్యాయులు, లయన్స్ క్లబ్ సభ్యులు, కాలనీ సభ్యులు అభినందనలు తెలిపారు.

## భరోసా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో బాటసారులకు దుప్పట్ల పంపిణీ



**కరీంనగర్, డిసెంబర్ 26 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
భరోసా స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు అక్కినపల్లి నాగరాజు పుట్టినరోజు సందర్భంగా నగరంలోని బాటసారులకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ"నా పుట్టినరోజు సందర్భంగా చలికి బాధపడుతున్న బాటసారులకు దుప్పట్లు అందించడం నాకు ఎంతో సంతృప్తినిచ్చింది" అని పేర్కొన్నారు.కార్యక్రమంలో జిల్లా జగదీష్, సుద్దాల వెంకటేష్, మల్యాల వేణుగోపాల్, తాటి పెల్లి సతీష్ బాబు, సంతోష్, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## బస్టాప్ ఏర్పాటు కోసం వినతి



**ఇబ్రహీంపట్నం డిసెంబర్ 26 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని సాయి నగర్, వెంకటేశ్వర నగర్, సాయి ప్రియ నగర్ ఫేస్ 1, 2, 3, శివాజీ నగర్, అన్నపూర్ణ నగర్, ఇందిరమ్మ కాలనీల ప్రజలు ఆర్టీసీ బస్ స్టాప్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కాలనీల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు బి.కృష్ణయ్య, సత్తయ్య, ఎన్.యాదయ్య గౌడ్, సాయి కిరణ్, ధనరాజ్, రాములు గౌడ్, భాస్కర్ నాయక్, లక్‌పతి, మోన్యా నాయక్, తిరుపతి రెడ్డి, రాం రెడ్డి తదితరులు శుక్రవారం ఇబ్రహీంపట్నం ఆర్టీసీ డిపో సిఐ రాజేష్‌కు వినతి పత్రం అందజేశారు.బస్ స్టాప్ లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాద్ నుండి ఇబ్రహీంపట్నం వచ్చే బస్సులు ఎస్ఎస్ఆర్ ఫంక్షన్ హాల్ వద్ద ఆగేలా, అలాగే ఇబ్రహీంపట్నం నుండి హైదరాబాద్ వెళ్లే బస్సులు మాసబ్ చెరువు కట్టపై ఉన్న బుద్ధ విగ్రహం వద్ద ఆగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ ప్రాంతం నుండి రెండు కిలోమీటర్ల పరిధిలో ఎనిమిది కాలనీలు, ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్లు ఉండగా, బస్ స్టాప్ లేకపోవడంతో ప్రజలు ప్రైవేట్ వాహనాలపై ఆధారపడుతున్నారని వివరించారు.బస్ స్టాప్ ఏర్పాటు చేస్తే ప్రజలకు సౌకర్యం కలుగుతుందని, ఆర్టీసీకి ఆదాయం పెరుగుతుందని వారు అభిప్రాయపడ్డారు. ఇబ్రహీంపట్నం సిఐ రాజేష్ కాలనీలను పరిశీలించి త్వరలో బస్ స్టాప్ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఆర్జీ ఫౌండేషన్ అధ్యక్షుడు ప్రొద్దుటూరి రవీందర్ గుప్త తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ వీర బాలల దినోత్సవం సందర్భంగా జోరా సింగ్, ఫతే సింగ్లకు ఏబీవీపీ నివాళి



**దేవరకొండ డిసెంబర్ 26.(నీలగిరి ఎక్స్ ప్రెస్).**
అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ దేవరకొండ నగర శాఖ ఆధ్వర్యంలో జాతీయ వీర బాలల దినోత్సవం పురస్కరించుకొని స్థానిక పాఠశాలలో జోరా సింగ్ మరియు ఫతే సింగ్ చిత్రపటానికి విదార్థులు పూలతో నివాళులర్పించారు ఈ సందర్భంగా ఏబీవీపీ నల్లగొండ విభాగ్ హాస్టల్స్ కన్వీనర్ యలమల గోపీచంద్ మాట్లాడుతూమొఘలుల అరాచక పరిపాలనను ఎదిరించి ప్రాణత్యాగానికి వెనుకాడనిసిక్కు గురువు గురు గోవింద్ సింగ్ కుమారులు 7 సంవత్సరాల ఫతేసింగ్, 9 సంవత్సరాల జొరావర్ సింగ్ వీరగాథను వారి త్యాగాలను దేశ ప్రజలు నిత్యం స్మరించుకోవాలని చిన్నపిల్లలు అయినా సరే తండ్రి, అన్నల బాటలో దేశం కోసం, ధర్మం కోసం తమ ప్రాణాలను తృణప్రాయంగా సమర్పించిన భారత మాత ముద్దు బిడ్డలు అని నాటి నవాబ్ వజీర్ ఖాన్ చూపెట్టిన ప్రలోభాలకు తాయిలాలకు లొంగకుండా చూపెట్టిన భయానికి భయపడకుండా తమ తండ్రి గురు గోవింద్ సింగ్ గౌరవ మర్యాదలను కాపాడుకుంటూ ఈ దేశ ధర్మ స్వాభిమానాన్ని ఏ విదేశీ దురాక్రమదారుడి ముందు తాకట్టు పెట్టకుండా నవాబ్ 24 డిసెంబర్ 1704 న సజీవ సమాధిని చేస్తున్న సరే వారిలో ఎక్కడ భయము అనేది లేకుండా స్వాభిమానంతో వీరత్వాన్ని ప్రదర్శించి ఈ దేశ ధర్మ స్వాభిమానం అన్నిటికంటే విలువైనదని పసివయసులో ప్రాణత్యాగం చేసి నిరూపించిన ఆ వీర బాలలను వారి త్యాగాన్ని ప్రతి భారతీయుడు ప్రతిదినము స్మరించుకుంటు స్ఫూర్తిగా తీసుకోవలని అన్నారు .ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నగర కార్యదర్శి పగిళ్ల విక్రమ్, నగర సంయుక్త కార్యదర్శి యలమల హేమసుందర్, సుంకోజు బన్నీ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## పిరమిడ్ లో కొనసాగుతున్న ధ్యాన వైభవం






### భారీగా తరలి వచ్చిన ద్యానులు



**కడ్తాల్, డిసెంబర్ 26 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
ప్రపంచ శాంతి కోసం నిర్వహిస్తున్న పత్రీజీ మహా ధ్యాన మహా యాగాలు -4 శుక్రవారంతో ఆరో రోజుకి చేరాయి. ఈ సందర్భంగా ఉదయం 5 నుండి 8 గంటల వరకు మూడు గంటల పాటు సంగీత ధ్యానం మరియు రాజా శ్యామల డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో కూచిపూడి నృత్య కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పత్రీజీ సందేశం వీడియోను ధ్యానులు వీక్షించారు. గురుమాత స్వర్ణమాల పత్రీజీ మాట్లాడుతూ. ధ్యాన మహా యాగమే కుంభమేళాలు తలపిస్తుంది.ప్రతి ఒక్క ధ్యాని వెంట పత్రీజీ ఆశయాలు ఉంటాయని కైలాసపురిని చూస్తే మరో ప్రపంచంలోల తలపిస్తుందనిధ్యానులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా చూడడమే పిరమిడ్ ట్రస్ట్ బాధ్యత అని ప్రతి ఒక్కరూ ఆనందంగా మరియు ఆరోగ్యంగా ఉండాలంటే ఒక్క ధ్యానంతోటే సాధ్యమని ఆమె అన్నారు. అనంతరం జమ్మలమడుగు పిరమిడ్ మాస్టర్లు. అన్నదాన కార్యక్రమానికి లక్ష రూపాయలు మరియు శక్తిస్తలి నిర్మాణానికి రెండు లక్షల చెక్కును ట్రస్ట్ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ది పిరమిడ్ స్పిరిచువల్ సొసైటీ మూమెంట్స్ హైదరాబాద్ ట్రస్ట్ చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి, ట్రస్ సభ్యులు మారెమ్ శివప్రసాద్, సాంబశివరావు, దామోదర్ రెడ్డి, హనుమంతు రావు, మాధవి, లక్ష్మి, జ్యోతి, నిర్మల,విజయ భాస్కర్ నంద, మహేశ్వరి,మధు మోహన్, బాలకృష్ణ, రవి శాస్త్రి, తదితరులు పాల్గొన్నారు.

## నూతన సర్పంచులమండల కమిటీ ఏర్పాటు

**నిజామాబాద్ డిసెంబర్ 26 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం వేల్పూర్ మండల సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షుడిగా నల్ల రాజు ఏకగ్రీవ ఎన్నిక,ఉపాధ్యక్షుడిగా బేల్దారి నవీన,ప్రధాన కార్యదర్శిగ జిన్నా జనార్ధన్, కార్యదర్శిగా తీట్ల శ్రీనివాస్ ఎన్నిక కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు హాజరు కావడం జరిగింది.



# మహబూబాబాద్‌లో కదం తొక్కిన కామ్రేడ్స్





**మహబూబాబాద్,డిసెంబర్ 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)** :భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) శతాబ్ది ఉత్సవాల సందర్భంగా నేడు జిల్లా కేంద్రంలోని సిపిఐ కార్యాలయం వీరభవన్ వద్ద ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరిగింది. సిపిఐ జిల్లా కార్యదర్శి బి. విజయసారధి పార్టీ జెండాను ఆవిష్కరించగా, వందలాది మంది పాల్గొన్న భారీ ర్యాలీ పట్టణ వీధుల్లో బాణాసంచా, బ్యాండ్, ఆటపాటలతో కదం తొక్కింది.సభలో మాట్లాడుతూ బి. విజయసారధి, వందేళ్ల చరిత్ర కలిగిన సిపిఐ ప్రజల కోసం నిరంతరం ఉద్యమిస్తుందని, దేశంలో అధికారంలో ఉన్న బిజెపి కార్పొరేట్ శక్తులకే ఊడిగం చేస్తూ ప్రజలను చిన్నాభిన్నం చేస్తున్నదని విమర్శించారు. మతోన్మాదానికి వ్యతిరేకంగా సిపిఐ పోరాటం కొనసాగిస్తుందని, ప్రభుత్వ రంగ సంస్థలను ఆదానిఅంబానీలకు అప్పగించి ప్రైవేటు పరం చేస్తూ ప్రజలను గాలికి వదిలేస్తున్నారని అన్నారు.స్వాతంత్ర ఉద్యమంలో కమ్యూనిస్టుల త్యాగాలు, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం, నిరుపేదల పక్షాన చేసిన పోరాటాలను గుర్తుచేసిన ఆయన, "మోడీ గద్దె దింపే వరకు ప్రతి భూమి కామ్రేడ్స్ పోరాడుతారు" అని స్పష్టం చేశారు. మహబూబాబాద్‌లో మున్సిపాలిటీ సమస్యలపై, తెలంగాణ ఉద్యమంలో సిపిఐ ఎప్పటికప్పుడు ప్రజలతో కలిసి పోరాడిందని గుర్తుచేశారు.జనవరి 18న ఖమ్మం జిల్లా కేంద్రంలో ఐదు లక్షల మందితో శతాబ్ది ముగింపు సభను నిర్వహిస్తున్నామని, 40 దేశాల నుండి ప్రతినిధులు హాజరవుతారని తెలిపారు. కమ్యూనిస్టులను ఎంత అణగదొక్కినా కెరటంలా విరుచుకుపడి బిజెపి మతోన్మాద కార్పొరేట్ శక్తులకు వ్యతిరేకంగా పోరాటం ఆగదని ఆయన హామీ ఇచ్చారు. ఖమ్మం సభకు వేలాదిమంది కదలి రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి. అజయ్ సారధి రెడ్డి, పెరుగు కుమార్, రేషపల్లి నవీన్, కట్లోజు పాండురంగ చారి, చింతకుంట్ల వెంకన్న, మామిండ్ల సాంబలక్ష్మి, తండ సందీప్, వీరవెల్లి రవి, వెలుగు శ్రావణ్, ఎండి ఫాతిమా, బానోత్ లింగ్యానాయక్, జలగం ప్రవీణ్, కేదాసు రమేష్, ఆబోతు అశోక్, వంకాయలపాటి చిరంజీవి, కొమ్ము నారాయణ, ఎండి మహమూద్ తదితరులు పాల్గొన్నారు.

# పేదప్రజల ఆశాజ్యోతి వంగవీటి మోహన రంగా



**మానుకోట,డిసెంబర్ 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)** పేదప్రజల ఆశాజ్యోతి వంగవీటి మోహన రంగా 38వ వర్ధంతి సోమవారం మానుకోట మున్సిపాలిటీ 9వ వార్డులో ఘనంగా నిర్వహించారు. రంగా చిత్రపటానికి పూలమాల వేసి, రెండు నిమిషాల మౌనం పాటించి ఆయనకు నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా శనిగపురం మాజీ సర్పంచ్, జిల్లా కాంగ్రెస్ నాయకుడు శంతన్ రామరాజు మాట్లాడుతూ1947 జూలై 4న కృష్ణా జిల్లా ఉయ్యూరులో జన్మించిన రంగా బడుగు, బలహీన వర్గాల ప్రతినిధిగా అలుపెరుగని పోరాటం సాగించారని కొనియాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ప్రజాస్వామ్య పరిరక్షకుడిగా ఎన్నో ప్రజా ఉద్యమాలు నడిపి సామాన్యుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారని తెలిపారు.రంగా పోరాట స్ఫూర్తి నాటి కాంగ్రెస్ పార్టీ పునరుజ్జీవానికి నాంది పలికిందని, ప్రజల కోసం 24 గంటలు బ్రతికిన ఆయన అసెంబ్లీలో అడుగుపెట్టగానే నియంతృత్వానికి అడ్డుగోడగా నిలిచారని అన్నారు. ప్రజల ఇళ్ల పట్టాల కోసం నిరాహార దీక్ష చేస్తున్న సమయంలో, 1988 డిసెంబర్ 26 తెల్లవారు జామున భక్తుల ముసుగులో ప్రత్యర్థులు పాశవికంగా హత్య చేసిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు.అయితే రంగా రగిల్చిన పోరాట స్ఫూర్తి, తెగింపు సూర్యచంద్రులున్నంతవరకు అణగారిన వర్గాల్లో ప్రజ్వరిల్లుతూనే ఉంటుందని రామరాజు పేర్కొన్నారు. ఉన్నత వర్గాల చేతిలో బలవుతున్న ప్రజల అభ్యున్నతి కోసమే బ్రతికిన రంగా ఎప్పటికీ చిరస్మరణీయుడని, ఆయన జీవితం భవిష్యత్ తరాలకు స్ఫూర్తి అని అన్నారు.మూడున్నర దశాబ్దాలు గడిచినా రంగా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని ఆయన కీర్తించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కమ్మగాని కృష్ణమూర్తి, గుగులోత్ రాములు నాయక్, గండు మురళి, గంగాధరి బాలరాజు, కృష్ణ, నవీన్, జయ్యారం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి ప్రధాత వేం నరేందర్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు



**కేసముద్రం, డిసెంబర్ 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)** మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న ముఖ్యమంత్రి సలహాదారు, మాజీ ఎమ్మెల్యే వేం నరేందర్ రెడ్డి 66వ జన్మదినాన్ని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కేసముద్రం సమ్మిగౌడ్ ఫౌండేషన్ అధినేత చిలువేరు సమ్మయ్య గౌడ్ ఘనంగా శుభాకాంక్షలు తెలియజేశారు. హైదరాబాద్ రోలింగ్ హిల్స్‌లోని ఆయన నివాసంలో స్వయంగా కలసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి, మనవరాలు చిత్రపటంతో కూడిన పెయింటింగ్‌ను బహుకరించారు.గత రెండు దశాబ్దాలుగా ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి వెన్నంటి ఉంటూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కీలక పాత్ర పోషించిన వేం నరేందర్ రెడ్డి, ప్రస్తుతం ముఖ్యమంత్రి సలహాదారుగా మహబూబాబాద్ నియోజకవర్గంతో పాటు కేసముద్రం మండల అభివృద్ధికి కోట్ల రూపాయల నిధులను సమకూరుస్తూ అభివృద్ధి పనులను పరుగులు పెట్టిస్తున్నారు.గ్రామపంచాయతీ స్థాయి నుండి మున్సిపాలిటీగా కేసముద్రం ఎదగడానికి ఆయన కృషి ప్రధాన కారణమని సమ్మయ్య గౌడ్ పేర్కొన్నారు. విద్యాభివృద్ధి కోసం డిగ్రీ కళాశాల, పాలిటెక్నిక్ కళాశాలను ఏర్పాటు చేయించి, మౌలిక వసతుల అభివృద్ధి దిశగా విశాలమైన రోడ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఆసియా ఖండంలోనే అతిపెద్దదిగా పేరుగాంచిన కేసముద్రం వ్యవసాయ మార్కెట్‌ను మరింత అభివృద్ధి చేయడానికి ప్రయత్నాలు ప్రారంభించారు.ఎన్నో ఏళ్లుగా సాధ్యం కాని ఫైర్ స్టేషన్‌ను కేసముద్రంలో ఏర్పాటు చేయించడంతో పాటు పోలీస్ సర్కిల్ కార్యాలయాన్ని కూడా తీసుకువచ్చారు. సుమారు వెయ్యి కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులను ముందుకు నడిపిస్తూ కేసముద్రం మండలాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్న వేం నరేందర్ రెడ్డి నిజంగా మండలానికి కొంగు బంగారమని సమ్మయ్య గౌడ్ అభివర్ణించారు.

## నలంద పాఠశాలలో ఉపాధ్యాయులకు వృత్యాంతర శిక్షణ..




**ఆర్మూర్,డిసెంబర్ 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)** ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లిలో గల నలంద పాఠశాలలో శుక్రవారం ప్రముఖ ఉపాధ్యాయ శిక్షకురాలు కనక విజయలక్ష్మి పాఠశాల ఉపాధ్యాయులకు వృత్యాంతర శిక్షణలో భాగంగా బోధన మెలకువలను నేర్పించడం జరిగింది. విద్యార్థులకు సులభంగా ఎలా అర్థమవుతుందో వివిధ కృత్యాల ద్వారా విద్య బోధన ఎలా అందించాలి తెలియపరిచారు. ఉపాధ్యాయ వృత్తి నైపుణ్యతను గొప్పతనాన్ని వివరించారు.పాఠ్య ప్రణాళిక తరగతి గది కృత్యాలు బోధన ఉపకరణాలు ఎలా వాడాలి సవివరంగా వివరించారు. వీరికి పాఠశాల యాజమాన్యం శాలువాతో సన్మానించారు. ఉపాధ్యాయ బృందం ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# సిటీ లారీ ట్రాన్స్‌పోర్ట్ హమాలీల రేట్ల పెంపు



**మహబూబాబాద్,డిసెంబర్ 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)** జిల్లా కేంద్రంలోని సిటీ లారీ ట్రాన్స్‌పోర్ట్ హమాలీల (ఏఐటీయూసీ అనుబంధం) రేట్ల పెంపు కోసం సిమెంట్, ఫర్టిలైజర్స్ యజమానులతో నేడు జరిగిన చర్చలు సఫలమయ్యాయి. ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు బి. అజయ్ సారధి రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ చర్చల్లో యజమానులు, కార్మిక ప్రతినిధులు పాల్గొన్నారు.సుదీర్ఘంగా జరిగిన చర్చల అనంతరం వెంటనే హమాలీల రేట్లు పెంచే నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా బి. అజయ్ సారధి రెడ్డి మాట్లాడుతూ, మానుకోట జిల్లా కేంద్రంలో కార్మికుల కోసం ఎల్లప్పుడూ ఏఐటీయూసీ అండగా ఉంటుందని తెలిపారు. రెండు సంవత్సరాలకు ఒకసారి సిటీ హమాలీల రేట్ల పెంపు కోసం చర్చలు జరుగుతాయని, ఈసారి కూడా సఫలమై రేట్లు పెంచడం జరిగిందని పేర్కొన్నారు. యజమానులు కూడా సహకరించారని ఆయన అభినందించారు.ఈ చర్చల కార్యక్రమంలో యజమానులు ప్రతాపని పాండురంగయ్య, వేమిశెట్టి సోమయ్య, శ్రీరంగం మురళి, చంద్రయ్య, ఉపేందర్, శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, ప్రతాపని సత్యనారాయణ, మాలే రవి, చౌడవరపు శేషగిరి, వేమిశెట్టి వెంకన్న, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రేషపల్లి నవీన్, పెరుగు కుమార్, వెలుగు శ్రావణ్‌తో పాటు హమాలీ కార్మికులు రాము, చిన్న లింగయ్య, పెద్ద లింగయ్య, బద్రు, శంకర్, బాలాజీ, రమేష్, రవి, కర్ణ, శ్రీను, రెడ్డి తదితరులు హాజరయ్యారు.

# డిండి క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో సర్పంచ్ రవికి సన్మానం




**దేవరకొండ డిసెంబర్ 26.(నీలగిరి ఎక్స్ ప్రెస్)** డిండి మండల కేంద్రంలో జరిగిన స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా ఇండిపెండెంట్ అభ్యర్థి నల్లగంతుల రవి సర్పంచ్ గా ఎన్నిక కావడం జరిగింది. ఈ సందర్భంగా శుక్రవారం డిసిసి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సర్పంచ్ నల్లగంతుల రవి మాట్లాడుతూ, నా యొక్క గుర్తింపు డిండి క్రికెట్ క్లబ్ నుంచి వచ్చిందని, పూర్వ అనుభవాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి సభ్యులు ఎంఏ కలీం, ఏటి కృష్ణ, జయవర్ధన్, గడ్డమీది సాయి, కిట్టు,ప్రశాంత్, రవిశంకర్, రహమద్ ఖాద్రి, బాలరాజ్, శోభన్,సాయి , వంశీ, శ్యామ్, అంజి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన పోలేపల్లి సర్పంచ్ వెంకటయ్య



**ఆమనగల్లు, డిసెంబర్ 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)** ఆమనగల్లు మండలం పోలేపల్లి గ్రామ నూతన ఇండిపెండెంట్ సర్పంచ్ వెంకటయ్యతో పాటు వందమంది నాయకులు ఈ రోజు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సమక్షంలో ఆయన హైదరాబాద్ నివాసంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి వారిని ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ దారెడ్డి అంజన్ రెడ్డి, నూతన వార్డు సభ్యులు లక్ష్మీ దేవి, జ్యోతి సత్యం, నర్సిరెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దారెడ్డి అభినవ్ రెడ్డి, అఖిల్ రెడ్డి, భగవాన్ రెడ్డి, సూర్యనారాయణ రెడ్డి, రవి ప్రకాష్, జగన్, సత్యనారాయణ, రాజు, ఈధమయ్య, జంగయ్య, నర్సింహ, శ్రీశైలం, వెంకటేష్, నవీన్, జ్యోతి విజేందర్ రెడ్డి, సంధ్య మాధవ రెడ్డి, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

# కేయూ బాస్కెట్బాల్ టీమ్ కెప్టెన్‌గా నలంద విద్యార్థిని చెవుల తులసి



**మహబూబాబాద్,డిసెంబర్ 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మహబూబాబాద్ మున్సిపల్ కేంద్రంలోని నలంద డిగ్రీ కళాశాల బిఎస్సి ఎంపీసీఎస్ తృతీయ సంవత్సరం విద్యార్థిని చెవుల తులసి కాకతీయ యూనివర్సిటీ బాస్కెట్బాల్ టీమ్‌కు కెప్టెన్‌గా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ డోలి సత్యనారాయణ, అధ్యాపక బృందం ఆమెను ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. తులసి మరెన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.ప్రముఖులు పిల్లి రాందాస్ (ఖమ్మం రూరల్ ఎమ్మార్వో), తమ్మి నాగ బ్రహ్మచారి (టీఎన్జీవో నాయకులు), ఎమ్.డి. ఖలీల్ (కాంగ్రెస్ నాయకుడు), మెంతుల శ్రీనివాస్, వెంకన్న, విజయ్ తదితరులు తులసిని ఘనంగా సన్మానించి ఆర్థిక సహకారం అందజేశారు.కాకతీయ యూనివర్సిటీ బాస్కెట్బాల్ టీమ్ డిసెంబర్ 27, 2025 నుండి జనవరి 2, 2026 వరకు బెంగళూరులో జరగనున్న సౌత్ జోన్ యూనివర్సిటీ బాస్కెట్బాల్ పోటీలలో పాల్గొననుంది. ఈ పోటీల్లో కెప్టెన్‌గా చెవుల తులసి తన ప్రతిభను ప్రదర్శించనుంది.కళాశాల ప్రిన్సిపల్ వై. కృష్ణ ప్రసాద్ ఆమెను అభినందిస్తూ, బెంగళూరులో జరిగే క్రీడల్లో ప్రతిభ కనబరిచి విజయకేతనం సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఘనంగా వేం నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు



**మహబూబాబాద్,డిసెంబర్ 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
తెలంగాణ ప్రగతి పథంలో తనదైన ముద్ర వేస్తూ ముఖ్యమంత్రి కి అండగా రాష్ట్రాభివృద్ధికి దిశానిర్దేశం చేస్తున్న దార్శనిక నాయకుడు, మాజీ ఎమ్మెల్యే, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఘనంగా జరిగాయి.ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్యా మురళి నాయక్ కేక్ కట్ చేసి వేం నరేందర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ“మన ప్రాంతంలో పుట్టి ఎమ్మెల్యేగా, ముఖ్యమంత్రి సలహాదారుగా ఎదగడం గర్వకారణం. వేం నరేందర్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నాను” అని అన్నారు.జిల్లా నాయకులు, మండల నాయకులు, పట్టణ నాయకులు, యూత్ నాయకులు, సర్పంచ్లు, ఉప సర్పంచ్లు, వార్డ్ సభ్యులు, మాజీ కౌన్సిలర్లు, మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఈ వేడుకలో పాల్గొని వేం నరేందర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# దేశెట్టి చంద్రశేఖర్‌కు డాక్టరేట్



**మహబూబాబాద్,డిసెంబర్ 26(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
బయ్యారం గ్రామానికి చెందిన దేశెట్టి వెంకటేశ్వర్లు, ఉపేంద్రల కుమారుడు దేశెట్టి చంద్రశేఖర్‌కు ద్రావిడియన్ విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రకటించింది. స్టేట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషనల్ టెక్నాలజీ ప్రొఫెసర్ మరియు ఇంచార్జ్ డాక్టర్ రవికాంత్ రావు పర్యవేక్షణలో, కాకతీయ విశ్వవిద్యాలయం పరిధిలో నాణ్యమైన ఉపాధ్యాయ విద్యా కోసం బీఈడీ కళాశాలల విధులు అనే అంశంపై సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించగా, ద్రావిడియన్ విశ్వవిద్యాలయం కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ విభాగం ఆయనకు డాక్టరేట్ ప్రకటించింది.ప్రస్తుతం డాక్టర్ దేశెట్టి చంద్రశేఖర్ మహబూబాబాద్‌లోని మార్గదర్శి విద్యా కళాశాలలో టీచింగ్ మెథడ్స్ ఫర్ బయాలజికల్ సైన్స్ విభాగంలో లెక్చరర్‌గా పనిచేస్తున్నారు.ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు, కరస్పాండెంట్ సంధ్యారాణి, డాక్టర్ ఎల్. వెంకట్రాంరెడ్డి, జగన్ మోహన్ రావు, ప్రిన్సిపాల్ డాక్టర్ యు. అరుణ్ కుమార్, బాలాజీ, శ్రీరామ్‌తో పాటు కుటుంబ సభ్యులు, బంధువులు, మిత్రులు ఆయనకు అభినందనలు తెలిపారు.

# ప్రియం శ్రీ పాఠశాల విద్యార్థుల విజ్ఞాన విహారయాత్ర



**కరీంనగర్, డిసెంబర్ 26 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ప్రియం శ్రీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ధన్గర్ వాడి విద్యార్థులు విజ్ఞాన విహారయాత్రను విజయవంతంగా పూర్తి చేశారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు, విద్యుత్ ఉత్పత్తి కేంద్రం, నాగార్జున కొండ పూరవస్తు కేంద్రం, బుద్ధవనం, యాదగిరి గుట్టలను 177 మంది విద్యార్థులు, 11 మంది ఉపాధ్యాయులు సందర్శించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు రొట్టె ప్రమోద విద్యార్థులకు ఇలాంటి అవకాశాలు లభించడం ఆనందకరమని, విహారయాత్ర ద్వారా వారు ఎన్నో విషయాలు నేర్చుకున్నారని తెలిపారు. పాఠశాలకు చెందిన ఎనిమిది మంది విద్యార్థులు గుజరాత్‌లో జరిగే కథ శిబిరానికి ఎంపిక కావడం గర్వకారణమని పేర్కొన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సహకారం పట్ల కృతజ్ఞతలు తెలిపారు.

# మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రెస్ మీట్



**కరీంనగర్, డిసెంబర్ 26 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కరీంనగర్ ఆర్ అండ్ బి అతిథిగృహంలో ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి తో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ తన నియోజకవర్గం రైతు ఆధారిత ప్రాంతమని, ప్రజలకు వాస్తవాలు తెలియజేయాలనే ఉద్దేశంతో ఈ సమావేశం ఏర్పాటు చేశానని తెలిపారు.2016లో జీవో నం.71 ప్రకారం ప్రారంభించిన ప్రాజెక్టు 2022 వరకు పూర్తి కాలేదని, అంచనాలు రూ.136 కోట్లకు పెరిగాయని విమర్శించారు. కాళేశ్వరం లింక్2 పేరుతో 1,020 ఎకరాల భూమిని బలవంతంగా స్వాధీనం చేసుకున్నారని, అప్పటి ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు.తాను మంత్రిగా ఉన్న ఆరు నెలల్లోనే 80 మంది విద్యార్థులను పొలాస అగ్రికల్చర్ కాలేజీకి పంపించి రూ.7 కోట్ల బకాయిలను చెల్లించామని తెలిపారు. దళిత పిల్లలను గత పాలకులు విస్మరించారని విమర్శించారు. రాజీనామా చేయాలా వద్దా అనేది ధర్మపురి ప్రజలే నిర్ణయిస్తారని స్పష్టం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉంటానని, మూడు సంవత్సరాల్లో అభివృద్ధి పనులు పూర్తి చేయకపోతే రాజీనామా చేస్తానని సవాల్ విసిరారు. ధర్మపురి అభివృద్ధి కోసం పాలిటెక్నిక్ కళాశాల, రెవెన్యూ డివిజన్, బస్ డిపో ఏర్పాటు చేస్తానని, రూ.60 కోట్ల అభివృద్ధి నిధులు తెచ్చామని తెలిపారు. గోదావరి పుష్కరాలకు సంబంధించి జనవరి చివరి వారం నాటికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తామని చెప్పారు. తొమ్మిదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ధర్మపురికి కనీస మౌలిక సదుపాయాలు కూడా కల్పించలేదని విమర్శించారు.

# బీటి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

**పెద్దపల్లి, డిసెంబర్ 26 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**



పెద్దపల్లి మండలం తుర్కలమద్దికుంట గ్రామంలోని హనుమాన్ విగ్రహం నుండి సమ్మక్క సారలమ్మ గద్దెల వరకు కొత్త బీటి రోడ్డు నిర్మాణానికి పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు శంకుస్థాపన చేశారు. 99 లక్షల రూపాయల నిధులతో ఈ రోడ్డు నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు.గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని, నియోజకవర్గంలో అన్ని ప్రాంతాలకు నిధులు కేటాయించి పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. రైతులు పండించిన పంట అనంతరం కొయ్య కాలును కాల్చకుండా భూమి సారవంతం కాపాడాలని సూచించారు. త్వరలోనే రైతులతో శాస్త్రజ్ఞుల వంటల మార్పిడిపై అవగాహన సదస్సు నిర్వహిస్తామని తెలిపారు.రోడ్డు నిర్మాణం పూర్తయితే ఈ ప్రాంత భూములకు మంచి విలువ వస్తుందని, ఇరు ప్రక్కల రైతులు సహకరించాలని కోరారు. ఎస్సారెస్పీ అధికారులతో మాట్లాడి 33 ఫీట్ల రోడ్డు నిర్మాణం జరిగేలా చర్యలు తీసుకుంటానని చెప్పారు. గ్రామాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, పలు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ మీడియా సమావేశం



**గంగాధర, డిసెంబర్ 26 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కరీంనగర్ జిల్లా కేంద్రంలోని గంగుల కమలాకర్ నివాసంలో చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ మీడియా సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఇటీవల సర్పంచుల సన్మాన సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ చేసిన పోరాటాన్ని గుర్తుచేస్తూ, ఆయనను అవమానించేలా మాట్లాడటం ప్రజలు సహించరని హెచ్చరించారు.పాలమూరు ప్రాజెక్టు పనులు పూర్తి చేయకపోవడం, రైతుబంధు, పెన్షన్, కల్యాణ లక్ష్మి వంటి హామీలను అమలు చేయకపోవడం వల్ల ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోందని విమర్శించారు. మహిళలపై చేసిన వ్యాఖ్యలు అనుచితమని, ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. 2029లో కాంగ్రెస్ పార్టీని ప్రజలు భూస్థాపితం చేస్తారని రవిశంకర్ హెచ్చరించారు.ఈ సమావేశంలో ఏనుగు రవీందర్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు చుక్క శ్రీనివాస్, బొంకురి మోహన్, మాచర్ల వినయ్, నవీన్ రావు, మామిడి తిరుపతి, పూదూరి మల్లేశం, తౌటు మురళి, వెంకట రమణారెడ్డి, ఆకుల మధుసూదన్, రాజేందర్ రెడ్డి, విజయేందర్ రెడ్డి, చుక్కారెడ్డి, గడ్డం స్వామి, కొత్త గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రైజింగ్ 2047 విద్యారంగంపై డిటిఎఫ్ విద్యా సదస్సు



**కరీంనగర్, డిసెంబర్ 26 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో హుజురాబాద్‌లో జరగనున్న తెలంగాణ రైజింగ్ 2047 విద్యా సదస్సు కరపత్రం మరియు ఆహ్వానాన్ని రాష్ట్ర పూర్వ కార్యదర్శి కోహెడ చంద్రమౌళి పురాతన ఉన్నత పాఠశాల ఆవరణలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగానికి అధిక నిధులు కేటాయిస్తానని హామీ ఇచ్చి, వాస్తవానికి పాఠశాలలను మూసివేస్తూ నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. ఇప్పటికైనా విద్యా రంగానికి తగిన నిధులు కేటాయించి, పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షుడు ఆవాల నరహరి ఉద్యోగులకు సంబంధించిన మెడికల్ రీయింబర్స్మెంట్, జీపిఎఫ్ బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని వెంటనే విడుదల చేయాలని కోరారు. జిల్లా ప్రధాన కార్యదర్శి చకినాల రామ్‌మోహన్ పెండింగ్‌లో ఉన్న డీఏలు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ తక్షణమే మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తూముల తిరుపతి మాట్లాడుతూ జనవరి 4న జిల్లా స్థాయి విద్యా సదస్సు నిర్వహిస్తున్నామని, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో రాష్ట్ర పూర్వ అధ్యక్షుడు కె. నారాయణరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు తాళ్ళ తిరుపతి, ఉయ్యాల శంకర్, రాష్ట్ర పూర్వ ఆడిట్ కమిటీ కన్వీనర్ ఏసు రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జయప్రద గౌతమి, రాంకిరణ్, సి.హెచ్. దామోదర్, కె. రాజమౌళి పాల్గొన్నారు.

# శిశు మందిర్ హైస్కూల్లో సప్తశక్తి సంగం మహిళల్లో చైతన్య జ్యోతి

**కరీంనగర్, డిసెంబర్ 26 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**




రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాలలో భాగంగా సప్తశక్తి సంగం పేరుతో మహిళా చైతన్య కార్యక్రమం శ్రీ సరస్వతీ శిశు మందిర్ హైస్కూల్‌లో జరిగింది. 250 మందికి పైగా మహిళలు హాజరై ఉత్సాహాన్ని నింపారు. కార్యక్రమంలో వాణి సక్కుబాయి మహిళల పాత్ర దేశ పురోగతిలో కీలకమని, వారికి సమాన అవకాశాలు ఇవ్వడం అవసరమని అన్నారు. అలివేలు మంగ కుటుంబంలో పర్యావరణహిత చర్యలు అవలంబించడం, ప్రకృతిని కాపాడే అలవాటులను అభివృద్ధి చేయడం భవిష్యత్తు తరాలకు గొప్ప బహుమతిగా నిలుస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆకుల శైలజ, సముద్రాల ప్రణీత రాణి, తోట సునీత, సిరికొండ పుష్పలతతో పాటు సత్యనారాయణ, సాంబశివరావు, కోల అన్నారెడ్డి, ప్రధానాచార్యుడు సముద్రాల రాజమౌళి పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందించాలి



**కరీంనగర్, డిసెంబర్ 26 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో పద్మనగర్ పారమిత హెరిటేజ్ స్కూల్లో రాష్ట్రస్థాయి చెకుముకి సంబరాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడం అవసరమని, చెకుముకి సంబరాలు, సైన్స్ ఫెయిర్ వంటి కార్యక్రమాలు దోహదం చేస్తాయని అన్నారు. విద్యార్థులు మూఢనమ్మకాలకు దూరంగా ఉండి ప్రతి అంశాన్ని శాస్త్రీయ కోణంలో ఆలోచించాలని సూచించారు. గణితం, సైన్స్ సబ్జెక్టులపై దృష్టి పెట్టి నేర్చుకున్న విషయాలను నిత్యజీవితంలో ప్రయోగాత్మకంగా పరిశీలించాలని తెలిపారు. ఉపాధ్యాయులు థియరీతో పాటు ప్రాక్టికల్స్‌పై దృష్టి పెట్టాలని, అన్ని పాఠశాలల్లో సైన్స్ ప్రయోగశాలలను వినియోగించాలని సూచించారు. మోడల్ స్కూల్ విద్యార్థులు సైన్స్ పట్ల చూపుతున్న ఉత్సాహం అభినందనీయమని, వారి ప్రదర్శనలు ఆకట్టుకుంటున్నాయని అన్నారు. తాను గతంలో సైంటిస్ట్‌గా పనిచేసిన అనుభవాన్ని గుర్తుచేసుకున్నారు. కార్యక్రమంలో జెవివి రాష్ట్ర అధ్యక్షుడు చెలిమెల రాజేశ్వర్, రాష్ట్ర కార్యదర్శి పి. మనీంద్రం, సీసీఎంబీ మాజీ డైరెక్టర్ మోహన్ రావు, నిమ్స్ మాజీ డైరెక్టర్ ప్రసాదరావు, పారమిత విద్యాసంస్థల చైర్మన్ ప్రసాదరావు, జిల్లా సైన్స్ అధికారి జయపాల్ రెడ్డి, విద్యాశాఖ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, జెవివి నాయకులు మరియు ఇతరులు పాల్గొన్నారు.

# కాకా వెంకటస్వామి మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ ఘన ముగింపు



**కరీంనగర్, డిసెంబర్ 26 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కాకా వెంకటస్వామి స్మారకార్థం నిర్వహించిన మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ కరీంనగర్‌లో ఘనంగా ముగిసింది. ఈ సందర్భంగా కార్మిక మరియు గనుల శాఖ మంత్రి జీ. వివేక్ వెంకటస్వామి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ హాజరై క్రీడాకారులను ఉత్సాహపరిచారు. మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా యువతలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికి తీయడం, గ్రామీణ ప్రాంతాల క్రీడాకారులకు అవకాశాలు కల్పించడం ఈ టోర్నమెంట్ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో జరిగిన మ్యాచులు ముగియగా, ఫైనల్‌లో కరీంనగర్‌రాజన్న సిరిసిల్ల జట్లు తలపడనున్నాయి. యువతలో క్రీడా స్ఫూర్తి పెంపొందించడంలో ఈ టోర్నమెంట్ కీలక పాత్ర పోషిస్తోందని నేతలు అభిప్రాయపడ్డారు.

# ఘనంగా వేం నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు



**కరీంనగర్, డిసెంబర్ 26 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు నగరంలోని సుడా చైర్మన్ క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి కేక్ కట్ చేసి కార్యకర్తలతో ఆనందాన్ని పంచుకున్నారు. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ వేం నరేందర్ రెడ్డి ప్రజా జీవితంలో సౌమ్యుడిగా అందరికి అందుబాటులో ఉంటూ రాష్ట్ర ప్రభుత్వంలో కీలక పాత్ర పోషిస్తున్నారని, ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని ఆకాంక్షించారు. ఈ వేడుకలో గుండాటి శ్రీనివాస్ రెడ్డి, కుర్ర పోచయ్య, అసంపల్లి వాసు, శభానా మహమ్మద్, శ్రీధర్ రెడ్డి, తోట అంజయ్య, ముల్కల కవిత, అట్టెపు వేణు, అష్రఫ్, మహమ్మద్ భారీ, బషీర్, మసూద్, మాసూమ్ ఖాన్, జిలకర రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# భారత గడ్డపై ఎర్రజెండాకు 100 సంవత్సరాలు

**పెద్దపల్లి, డిసెంబర్ 26 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
సిపిఐ పార్టీ 101వ వార్షికోత్సవం సందర్భంగా పెద్దపల్లి బస్టాండ్ వద్ద జెండా ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం పాల్గొని మాట్లాడుతూ, 1925 డిసెంబర్ 26న కాన్పూర్లో ఆవిర్భవించిన సిపిఐ పార్టీ అప్పటి నుండి నేటి వరకు అనేక ఉద్యమాలు, పోరాటాలు నిర్వహించి కార్మికులు, కర్షకులు, విద్యార్థుల కోసం చట్టసభల్లో అనేక చట్టాలు సాధించిన ఘనత కలిగిందని తెలిపారు. దేశ స్వతంత్ర ఉద్యమంలో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడి అనేకమంది కమ్యూనిస్టులు వీరమరణం పొందారని, తెలంగాణ సాయుధ పోరాటంలో నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా మూడు వేల గ్రామాలను విముక్తి చేసి పది లక్షల ఎకరాల భూమిని నిరుపేదలకు పంచిన చరిత్రను గుర్తుచేశారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో కూడా సిపిఐ కీలక పాత్ర పోషించిందని అన్నారు. బడుగు బలహీన వర్గాల



హక్కుల కోసం నిరంతరం ప్రజల పక్షాన పోరాడుతున్న పార్టీ సిపిఐ అని పేర్కొన్నారు. జనవరి 18న ఖమ్మంలో జరగనున్న శతయంతి ముగింపు ఉత్సవాల బహిరంగ సభను విజయవంతం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మండల కార్యదర్శి పూసల రమేష్, సహాయ కార్యదర్శి ఆరెపల్లి మానస్ కుమార్, పట్టణ కార్యదర్శి కల్లేపల్లి నవీన్, ప్రజాసంఘాల నాయకులు బాలసాని లెనిన్, చంద్రగిరి ఉదయ్, పెర్క శివ, పెర్క శ్రీకాంత్, ఆరెపల్లి రాకేష్, కల్లేపల్లి రవి, ఇరుగురాళ్ల వంశీతో పాటు అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# గురు గోవింద్ సింగ్ కుమారుల వీరత్వానికి నివాళిగా వీర్ బాల్ దివస్



**కరీంనగర్, డిసెంబర్ 26 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
పదవ సిక్కుల గురువు గురు గోవింద్ సింగ్ కుమారుల అసాధారణ ధైర్యం, త్యాగాన్ని స్మరించుకుంటూ ప్రతి ఏటా డిసెంబర్ 26న వీర్ బాల్ దివస్ నిర్వహిస్తున్నామని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడి పిలుపు మేరకు జిల్లా శాఖ ఆధ్వర్యంలో కరీంనగర్‌లో టవర్ సర్కిల్ నుండి సిక్కువాడి గురుద్వారా వరకు నగర కీర్తన యాత్ర నిర్వహించారు. గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ గురు గోవింద్ సింగ్ చిన్న కుమారులు సాహిబ్ జాదా జోరావర్ సింగ్ (9 ఏళ్లు), సాహిబ్ జాదా ఫతే సింగ్ (7 ఏళ్లు) మొఘల్ సామ్రాజ్యాన్ని ఎదుర్కొని ధర్మరక్షణ కోసం అసాధారణ ధైర్యాన్ని ప్రదర్శించారని, వారి త్యాగం భావితరాలకు స్ఫూర్తిదాయకమని అన్నారు. 2022లో ప్రధాని నరేంద్ర మోడి వీర్ బాల్ దివస్‌ను అధికారికంగా ప్రకటించారని గుర్తుచేశారు. పిల్లల త్యాగాలను గౌరవించడానికి అంకితం చేయబడిన మొదటి జాతీయ దినోత్సవం వీర్ బాల్ దివస్ అని, నేటి పిల్లల్లో ధైర్యం, నిబద్ధతను పెంపొందించడమే దీని ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గురుద్వారా అధ్యక్షుడు సర్దార్ హర్మిందర్ సింగ్, కార్యదర్శి సర్దార్ యస్పాల్ సింగ్, కమిటీ సభ్యులు, బిజెపి నాయకులు, మైనార్టీ మోర్చా రాష్ట్ర నాయకులు, జిల్లా ఉపాధ్యక్షులు, మాజీ కార్పొరేటర్లు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్ హెచ్-563 ప్రమాదాల నివారణకు చర్యలు



**గంగాధర, డిసెంబర్ 26 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గంలోని గంగాధర మండలంలో ఎన్ హెచ్-563 ప్రధాన రహదారిపై జరుగుతున్న ప్రమాదాలను తగ్గించేందుకు గంగాధర ఎస్ఐ వంశీకృష్ణ చర్యలు చేపట్టారు. కమీషనర్ ఆదేశాల మేరకు కొండన్నపల్లి గ్రామ పరిసరాల్లో రహదారి పక్కన పెరిగిన చెట్లు, పిచ్చి మొక్కలు, ఇతర అడ్డంకులను ట్రాక్టర్ల సహాయంతో తొలగించారు. ఈ చర్యల వల్ల వాహనదారులకు ఎదురుగా వచ్చే వాహనాలు స్పష్టంగా కనిపించడం, రహదారిపై విఘటనలు తగ్గడం, ప్రమాదాల రేటు తగ్గడానికి మార్గం సుగమం అవుతుందని అధికారులు తెలిపారు.

# పల్లె జాతరపై పట్టింపులేని అధికారులు, నాయకులపై భక్తుల ఆవేదన



**పాలకుర్తి, డిసెంబర్ 26 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
పాలకుర్తి మండలం ఈశాల తక్కల్లపల్లి గ్రామంలోని శ్రీ సమ్మక్క సారలమ్మ జాతరపై అధికారులు, నాయకులు పట్టింపు చూపడం లేదని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి రెండేళ్లకోసారి జరిగే ఈ జాతరకు లక్షకు పైగా భక్తులు తరలివస్తారు. నాలుగు దశాబ్దాలుగా కొనసాగుతున్న ఈ జాతరలో నామమాత్రంగా కమిటీలు వేసి కొంతమేర సౌకర్యాలు కల్పించి చేతులు దులుపుకుంటున్నారని భక్తులు మండిపడుతున్నారు. జాతర ద్వారా లక్షల్లో ఆదాయం వస్తున్నా ప్రాంగణ అభివృద్ధి జరగకపోవడం, దేవస్థానం ఎదురుగానే విద్యుత్ సబ్‌స్టేషన్ ఉన్నప్పటికీ ఇప్పటికీ విద్యుత్ సౌకర్యం లేకపోవడం వల్ల రాత్రివేళల్లో దొంగలు హుండీలు, సూచిక బోర్డులు పగులగొట్టి దోచుకెళ్తున్నారని వారు తెలిపారు. జంపన్నవాగులో పూడిక తీయకపోవడంతో మురుగు నీళ్లలోనే భక్తులు స్నానం చేయాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ధర్మారం, పెద్దపల్లి, రామగుండం, కమాన్‌పూర్, వెల్గటూర్ మండలాల నుండి భక్తులు తరలివస్తున్న ఈ జాతరలో ప్రతిసారి కమిటీ ఏర్పాట్లు వివాదాలకు దారి తీస్తున్నాయని వారు పేర్కొన్నారు. జనవరి 26 నుండి 30 వరకు జరగనున్న జాతరకు ఇంకా నెలరోజులే మిగిలి ఉండగా అభివృద్ధి పనులు ప్రారంభం కానందున తక్షణమే సౌకర్యాలు కల్పించాలని భక్తులు కోరుతున్నారు.

# కల్వర్టు నిర్మాణం అవసరం



**పాలకుర్తి, డిసెంబర్ 25 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
పాలకుర్తి మండలం పుట్నూర్ గ్రామ పర్రే చెరువు నుండి మత్తడి ద్వార వచ్చే నీరు రోడ్డుపై నిలిచిపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ దారి పుట్నూర్ మార్కెట్ యార్డు నుండి కుక్కలగూడూరు గ్రామ శివారులోని పొలాలకు వెళ్లే ప్రధాన రహదారిగా మారింది. సుమారు 100 నుండి 150 ఎకరాల సాగు భూములకు చేరడానికి ఇదే మార్గం కావడంతో రాత్రివేళ ప్రమాదాలు జరుగుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు ముగిసిన నేపథ్యంలో నాయకులు, అధికారులు ప్రత్యేక దృష్టి సారించి ఇక్కడ కల్వర్టు నిర్మాణం చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

## నారాయణ పాఠశాలలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**మణికొండ డిసెంబర్ 25 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మణికొండ నారాయణ ఉన్నత పాఠశాలలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా విద్యార్థులు ఏసుక్రీస్తు, మేరిమాత వేషధారణలో క్రిస్మస్ పండుగ విశిష్టతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎజిఎం శ్రీనివాస రెడ్డి, క్లస్టర్ ప్రిన్సిపల్ వెంకటకృష్ణ, ప్రిన్సిపల్ రేష్మా లు మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ విశిష్టతను తెలియజేశారు. క్రిస్మస్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. క్రిస్మస్ గీతాలు ఆలపించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ మాధవ రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ సౌమ్య, ఎఓ హరి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ తీవ్ర విమర్శలు



**హుస్నాబాద్, డిసెంబర్ 26 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కోహెడ మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన విస్తృతస్థాయి సమావేశంలో మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్ర విమర్శలు చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో కేసీఆర్ పోషించిన పాత్రను గుర్తుచేస్తూ, ఆయన లేకపోతే రేవంత్ రెడ్డి సీఎం అయ్యేవాడా అని ప్రశ్నించారు.రేవంత్ రెడ్డి కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు లపై నీచమైన భాషలో మాట్లాడటం సిగ్గుచేటు అని సతీష్ కుమార్ అన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో బిఆర్ఎస్ విజయంతో కాంగ్రెస్ భయపడుతోందని, ఎంపీటీసీ, జెడ్పీటీసీ, సహకార సంఘాల ఎన్నికలు పెట్టడానికి కూడా ప్రభుత్వం వెనుకాడుతోందని విమర్శించారు. రైతుబంధు నిధులను శాటిలైట్ మ్యాపింగ్ సాకుతో ఎగ్గొట్టే కుట్ర చేస్తున్న కాంగ్రెస్ సర్కారు ప్రజలను మోసం చేస్తోందని ఆరోపించారు. గత పది ఏళ్లలో కేసీఆర్ పాలనలో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోలేదని, కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక తెలంగాణను నాశనం చేసిందని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించి కాంగ్రెస్ ప్రభుత్వానికి దిమ్మతిరిగే జవాబు ఇవ్వాలని ప్రజలను కోరారు. హుస్నాబాద్ నియోజకవర్గాన్ని వదిలిపెట్టే ప్రసక్తే లేదని, ఇక్కడి ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తానని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో కోహెడ మండల ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, గ్రామాల అధ్యక్షులు, అభిమానులు పాల్గొన్నారు.

# కూల్చివేతలపై అగ్నిగుండంగా మారుతున్న రామగుండం



**గోదావరిఖని, డిసెంబర్ 26 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
గోదావరిఖని మధ్యలో సిరిశెట్టి మల్లేశం ఇల్లు కూల్చివేయడాన్ని నిరసిస్తూ అఖిలపక్ష జేఏసి పార్టీలు రామగుండం మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించాయి. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. బాధితులకు నష్టపరిహారం చెల్లించకుండా అక్రమ కూల్చివేతలు కొనసాగుతున్నాయని, కాంగ్రెస్ నాయకులు వెంటనే వాటిని ఆపాలని జేఏసి డిమాండ్ చేసింది. అభివృద్ధి పేరుతో పేదల ఇళ్లను కూల్చుతూ ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కన్ సింగ్ రాక్షసానందం పొందుతున్నారని విమర్శించారు.మల్లేశం కుటుంబం ఆరు రోజులుగా చేస్తున్న దీక్షకు ప్రతిపక్ష పార్టీలు సంఘీభావం తెలిపాయి. బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని జేఏసి స్పష్టం చేసింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, బీఆర్ఎస్ నాయకుడు కౌశికహరి, బీజేపీ నాయకురాలు కందుల సంధ్యారాణి, బీఎస్పీ నాయకులు ఇరికిల్ల రాజనర్సయ్య, గోపు ఆయిలయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సులో గంజాయి కలకలం



**ఆమనగల్లు, డిసెంబర్ 26 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
: అక్రమంగా ఆర్టీసీ బస్సులో గంజాయి తరలిస్తున్న యువకుడ్ని అరెస్ట్ చేసినట్లు ఆమనగల్ ఎస్సై వెంకటేష్ తెలిపారు. కల్వకుర్తి నియోజకవర్గం ఊరుకొండ మండలానికి చెందిన జస్వంత్ (19) హైదరాబాద్ నుంచి ఆమనగల్లుకు ఆర్టీసీ బస్సులో అక్రమంగా గంజాయి తరలిస్తున్నట్లు సమాచారం అందుకున్న పోలీసులు అప్రమత్తమై జస్వంత్ ను అదుపులోకి తీసుకొని గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసుకొని రిమాండ్ కు తరలిస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# ఉచిత నట్టల నివారణ కార్యక్రమం ప్రారంభం



**అమ్రాబాద్, డిసెంబర్ 26 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
అమ్రాబాద్ మండల కేంద్రంలో తెలంగాణ పశువర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత నట్టల నివారణ కార్యక్రమాన్ని సర్పంచి చిగుర్ల కోటయ్య ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని గొర్రెలు, మేకల పెంపకదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజా రైతు ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని, పశువులను రోగాల బారిన పడకుండా కాపాడేందుకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. కార్యక్రమంలో అమ్రాబాద్ మండల పశు వైద్యుడు డా. వి. రాజు, సిబ్బంది, గ్రామస్తులు జాల మల్లేష్, సెలయ్యా, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం



**ఆమనగల్లు, డిసెంబర్ 26(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఆమనగల్లు విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో నేడు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ శంకర్ నాయక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.11 కేవీ సబ్‌స్టేషన్‌లో జరుగుతున్న మరమ్మతుల కారణంగా ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిచిపోతుందని ఆయన పేర్కొన్నారు. ఈ అంతరాయం ఆమనగల్లు, జంగిరెడ్డిపల్లి, మంగళపల్లి, ముర్తుజపల్లి గ్రామాలకు వర్తించనుంది.ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, అవసరమైన ఏర్పాట్లు ముందుగానే చేసుకోవాలని విద్యుత్ శాఖ విజ్ఞప్తి చేసింది.

# 19వ సారి రక్తదానం చేసిన కొండేటి మాధవ్



**కేశంపేట్, డిసెంబర్ 26 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
రంగారెడ్డి జిల్లా కేశంపేట్ మండలం కొండారెడ్డి పల్లి గ్రామానికి చెందిన పెద్ద మైసమ్మ భర్త పెప్పకిష్టయ్య అనారోగ్యంతో పట్నం మహేందర్ హాస్పటల్‌లో చేరగా, అత్యవసరంగా రక్తం అవసరమని డాక్టర్లు తెలిపారు. ఈ సమయంలో గ్రామానికి చెందిన కొండేటి మాధవ్, నరసింహ కుమారుడు, ముందుకు వచ్చి రక్తదానం చేసి ప్రాణాధారంగా నిలిచాడు.మాధవ్ మాట్లాడుతూ"ఆపదలో ఉన్నవారికి అండగా ఉండటం నా కర్తవ్యం. ఇది నా 19వ రక్తదానం" అని పేర్కొన్నాడు. ఆయన సేవా భావం పట్ల కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు.గ్రామస్తులు మాధవ్‌ను అభినందిస్తూ, ఆయన చూపిన మానవతా విలువలు అందరికీ ఆదర్శమని ప్రశంసించారు.

# గురుకుల హాస్టల్‌లో నీటి సమస్యపై ఆందోళన



**హుస్నాబాద్, డిసెంబర్ 2526 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలంలోని జిల్లెల్లగడ్డ గ్రామంలో ఉన్న ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ & జూనియర్ కాలేజీ బాలుర వసతి గృహంలో నీటి సమస్య తీవ్రంగా తలెత్తింది. నీటి సౌకర్యం లేక విద్యార్థులు సమీపంలోని వ్యవసాయ బావుల వద్దకు వెళ్లి ఆరుబయట స్నానాలు చేయాల్సి వస్తోంది.ఈ పరిస్థితిని గమనించిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి హాస్టల్‌ను సందర్శించి ప్రిన్సిపాల్ రాజుతో మాట్లాడారు. మిషన్ భగీరథ నీరు అందకపోవడం, బోరుకు హ్యాండిల్ లేకపోవడం వల్ల సమస్యలు తలెత్తుతున్నాయని ఆయన వివరించారు. కలెక్టర్ దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లి, అదనంగా ఓవర్ హెడ్ ట్యాంకు, బోరు హ్యాండిల్, మూడు తరగతి గదుల నిర్మాణం త్వరితగతిన చేపట్టాలని సూచించారు. స్థానిక సర్పంచులు ఈ సమస్యను రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. విద్యార్థులు బయట తిరగడం వలన వ్యవసాయ మహిళా కూలీలు భయపడుతున్నారని, ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి హాస్టల్‌లో బోర్లు వేయించి, బాత్రూమ్‌లు నిర్మించి, ప్రహరీగోడ ఏర్పాటు చేసి విద్యార్థుల భద్రతను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

# సీపీఐ పార్టీ శతవసంతాల వేడుకలు



**హుస్నాబాద్, డిసెంబర్ 26 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
భారతదేశంలో సీపీఐ పార్టీ శతవసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లో ఘనంగా వేడుకలు నిర్వహించారు. స్థానిక అనబేరి సింగిరెడ్డి అమరుల భవన్‌లోని సీపీఐ కార్యాలయంలో పార్టీ జెండాను సిద్దిపేట జిల్లా సహాయ కార్యదర్శి, హుస్నాబాద్ మాజీ వైస్ ఎంపిపి గడిపే మల్లేష్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ నియోజకవర్గ కన్వీనర్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జాగీర్ సత్యనారాయణ, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు జనగాం రాజ్ కుమార్, మాజీ ఎంపిటిసి పిట్టల సుధాకర్, అయిలేని మల్లారెడ్డి, ఎండీ అక్బర్, రఘుపతి, మల్లయ్య, భాస్కరాచారి, రాజయ్య, జాగిరి సాయి, విజయ, రాజవ్వ, రజిత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.సీపీఐ పార్టీ పోరాటాల గడ్డపై నిర్వహించిన ఈ వేడుకలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు పార్టీ చరిత్రను స్మరించుకుని, ప్రజా హక్కుల కోసం నిరంతరం పోరాడే సంకల్పాన్ని పునరుద్ఘాటించారు.

# నేడు ఎలిగేడులో మొదటి గ్రామ సభ

**ఎలిగేడు,**
**డిసెంబర్ 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)**




ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఎన్నికైన కొత్త పాలకవర్గంతో ఎలిగేడు గ్రామంలో మొదటి గ్రామ సభను నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. గ్రామపంచాయతీ కార్యదర్శి అంజలి శుక్రవారం ఈ విషయాన్ని వెల్లడించారు.ఉపాధి హామీ పథకం పేరు మార్పు, గ్రామంలోని సమస్యల పరిష్కారం, అభివృద్ధి ప్రణాళికలు వంటి అంశాలపై గ్రామస్తుల సమక్షంలో చర్చించనున్నట్లు ఆమె తెలిపారు. గ్రామ అభివృద్ధికి తోడ్పడే అంశాలను ప్రజలతో కలిసి నిర్ణయించేందుకు ఈ గ్రామ సభ ఉపయోగపడనుందని పేర్కొన్నారు.ఎలిగేడు గ్రామపంచాయతీ ఆవరణలో ఉదయం 10 గంటలకు జరిగే ఈ సభకు గ్రామపంచాయతీ పాలకవర్గం, గ్రామస్తులు తప్పనిసరిగా హాజరుకావాలని కార్యదర్శి అంజలి కోరారు.

# జనసంద్రంగా మారిన సుంకిరెడ్డి ఉచిత కంటి వైద్య శిబిరం





**మాడుగుల, డిసెంబర్ 26 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ప్రజల అపూర్వ స్పందనతో జనసంద్రంగా మారిన సుంకిరెడ్డి ఉచిత కంటి వైద్య శిబిరం ఆరు రోజులుగా నిర్విరామ సేవలతో ముందుకు సాగుతోంది. ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, టాస్క్ సి.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ శిబిరం ప్రజలకు నమ్మకాన్నిస్తూ, భరోసాగా నిలుస్తోంది.గత రెండు రోజుల్లో 56 మంది పేషెంట్లకు విజయవంతంగా కంటి శుక్లాల ఆపరేషన్లు పూర్తయ్యాయి. ఇప్పటివరకు 4000 మందికి పైగా శిబిరానికి హాజరయ్యారు. వారిలో 2,672 మందికి ఉచిత కంటి పరీక్షలు నిర్వహించగా, 1,750 మందికి పైగా ఉచిత కంటి అద్దాలు పంపిణీ చేశారు. 150 మందికి పైగా పేషెంట్లు కంటి శుక్లాల ఆపరేషన్లకు ఎంపికయ్యారు. రేపటితో ఉచిత కంటి పరీక్షలు ముగియనున్నాయి. ఆపరేషన్ల ప్రక్రియ మాత్రం 29వ తేదీ సోమవారం వరకు కొనసాగనుంది.ఐక్యత ఫౌండేషన్, శంకర నేత్రాలయ చెన్నై సంయుక్త ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ శిబిరం గ్రామీణ ప్రాంతాల్లో



కంటి సమస్యలతో బాధపడుతున్న ప్రజలకు ఆశాకిరణంగా మారింది. సరైన అవగాహన లేక, ఆర్థిక ఇబ్బందుల కారణంగా చికిత్సను నిర్లక్ష్యం చేస్తున్న ప్రజలకు ఈ శిబిరం ద్వారా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి భరోసానిస్తున్నారని ఫౌండేషన్ సభ్యులు తెలిపారు. ప్రజల విశేష స్పందన ఆయన సేవల పట్ల ఉన్న విశ్వాసానికి ప్రతీక అని పేర్కొన్నారు.ఈరోజు క్యాంప్‌లో 1000 మందికి పైగా హాజరయ్యారు. వారిలో 650 మందికి ఉచిత కంటి పరీక్షలు నిర్వహించగా, 400 మందికి పైగా ఉచిత కంటి అద్దాలు పంపిణీ చేశారు. 30 మంది పేషెంట్లు కంటి శుక్లాల ఆపరేషన్లకు ఎంపికయ్యారు. రేపటితో ముగియనున్న ఉచిత కంటి పరీక్షలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఫౌండేషన్ సభ్యులు కోరారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ మాడుగుల ఇంచార్జ్ సూదిని జైపాల్ రెడ్డి, సభ్యులు రచ్చ శ్రీరాములు, చంద్రశేఖర్, కొండల్, యాదయ్య, శేఖర్, శ్రీపతి, నాగిళ్ళ శివ, ఎరుకలి శివ, శ్రీను, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను పరిష్కరించడం లో ముందున్న పార్టీ సిపిఐ

-సంపూర్ణ స్వాతంత్ర్యం కై నినదించిన ఏకైక పార్టీ సిపిఐ.
-ఘనంగా సిపిఐ 101వ, ఆవిర్భావ వేడుకలు.
-బిసిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తూం బుచ్చిరెడ్డి.

**దేవరకొండ డిసెంబర్ 26.(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
భారత దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని నినదించిన ఏకైక పార్టీ సిపిఐ అని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తూం బుచ్చిరెడ్డి అన్నారు.శుక్రవారం నాడు సిపిఐ 101వ,ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని డిండి మండలంలోని రహమంతా పూర్,డిండి లో తూం బుచ్చిరెడ్డి సిపిఐ జండాలని ఎగరవేశారు.మండలంలోని మిగతా గ్రామ శాఖల్లో మండల కార్యవర్గ సభ్యులు, శాఖ కార్యదర్శులు జండాలని ఎగరవేశారు.ఈ సందర్భంగా తూం బుచ్చిరెడ్డి మాట్లాడుతూ,భారత దేశం లో 100 పూర్తి చేసుకున్న పార్టీ సిపిఐ అని అన్నారు.భారతదేశంలో 1925 డిసెంబరు 26న, ఆవిర్భవించిన భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్రంకావాలని పిలుపునిచ్చిన ఏకైక రాజకీయ పార్టీ సిపిఐ అని బ్రిటిష్ వారి నుండి మన దేశానికి విముక్తి కొరకు విరోచితమైన పోరాటాలు సిపిఐ చేసిందని అన్నారు.బ్రిటిష్ ప్రభుత్వ ఆగ్రహానికి గురై, ఆనాడు నిషేధానికి గురైన పార్టీ సిపిఐ అన్నారు. పార్టీ



నేతల పైన కాన్పూర్, మీరుట్, పెషావర్ తదితర కుట్రకేసులు పెట్టి అనేకమంది నాయకులను జైల్లో నిర్బంధించారని అయినప్పటికీ వెనకడుగు వేయకుండా ఈ దేశ స్వతంత్ర ఉద్యమంలో అన్ని వర్గాల ప్రజలను సమీకరించి పోరాటంలో అగ్రభాగాన నిలిచి అనేక త్యాగాలు చేసిన పార్టీ సిపిఐ మాత్రమేనని అన్నారు.కార్మిక, విద్యార్థి, రైతు, మహిళా, వ్యవసాయ కార్మిక, యువజన తదితర అనేక ప్రజా సంఘాలను నిర్మించి ఆయా వర్గాల సమస్యల పరిష్కారాల కోసం రాజీలేని పోరాటాలు నిర్వహించింది సిపిఐ అన్నారు.ఈ శతాబ్ద కాలంలో దేశ సమైక్యత కోసం ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎన్నో పోరాటాలు, ఎన్నో త్యాగాలు, ఎంతో మంది అమరవీరుల రక్తార్పరణతో ప్రజల కోసం పోరాటాలు నిర్వహించి ఎన్నో ప్రజా సమస్యలు పరిష్కరించడంలో ముందు భాగాన నిలిచిన పార్టీ సిపిఐ మాత్రమే అని అన్నారు.హైదరాబాద్ సంస్థానాన్ని పరిపాలిస్తున్న నరహంతక నిజాంను గద్దె దించడానికి దొరల భూస్వాముల సంస్థానాదీశుల దౌర్జన్యాలు, దోపిడీ నుండి వెట్టిచాకిరి నుండి ప్రజలను విముక్తి చేయుటకై జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో నాలుగున్నర వేల మంది ప్రాణత్యాగాలతో మూడువేల గ్రామాలలో భూస్వాముల, దొరల ఆగడాల నుండి ప్రజలకు విముక్తి కల్పించి, భూమి లేని పేదలకు 10 లక్షల ఎకరాల భూమిని పంచిన మహత్తర చరిత్ర కలిగిన భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) 100 సంవత్సరాల చరిత్ర పుటల్లో సువర్ణ అధ్యాయమని అన్నారు.ఈ కార్యక్రమం లో సిపిఐ జిల్లా సమితి సభ్యులు బొడ్డుపల్లి వెంకటరమణ, మండల కార్యదర్శి శ్రీరామదాసు కనకచారి, సహాయ కార్యదర్శి బొలె శైలేష్,కార్యవర్గ సభ్యులు నాయకులు ,నూనె వెంకటేశ్వర్లు,కేశవులు,సోమిడి శ్రీనయ్య,రహమంతా పూర్ సర్పంచ్ రాములమ్మ, నాయకులు సుందరమ్మ, వినయ్, గోవర్ధన్, శ్రీనయ్య, లింగమయ, సైదులు, గంగయ్య, శ్రీను, లక్ష్మారెడ్డి,శాఖ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్2, గ్రూప్3 ఉద్యోగాలు సాధించిన యువతకు ఘన సన్మానం

**జగిత్యాల డిసెంబర్ 26.(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచ్ బద్దం గోపి ఆధ్వర్యంలో గ్రూప్2, గ్రూప్3 ఉద్యోగాలు సాధించిన ముగ్గురు యువకులను ఘనంగా సన్మానించారు. గ్రూప్2లో ఎంపికైన పెంతల నరేష్ నిర్మల్ జిల్లా ఖానాపూర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సబ్ రిజిస్ట్రార్‌గా, గ్రూప్3లో ఎంపికైన ఇట్టేడి ప్రశాంత్ రెడ్డి హైదరాబాద్ పంచాయతీరాజ్ శాఖలో జూనియర్ అసిస్టెంట్‌గా, అగ్రికల్చర్ డిపార్ట్మెంట్‌లో ఎంపికైన





దిలారి విక్రమ్ నిర్మల్ జిల్లా కుంటాల మండలంలో వ్యవసాయ అధికారిగా విధులు నిర్వర్తిస్తున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ యువత చదువుపై దృష్టి పెట్టి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నాంపల్లి రమేష్, నేమూరి సత్యనారాయణ, మాజీ కోఆప్షన్ మెంబర్ ఏలేటి చిన్నారెడ్డి, జెడి సుమన్, సుంకెం రాజశేఖర్, జింక శీను, ఓద్దే రాజు, జవాజి రాకేష్, విపుల్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ పార్టీ శతాబ్ది సందర్భంగా నాగర్‌కర్నూల్‌లో భారీ ర్యాలీ



**నాగర్‌కర్నూల్, డిసెంబర్ 26 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
:భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో ఘనంగా ర్యాలీ నిర్వహించారు. ఎర్రజెండా 100 మీటర్ల పొడవుతో కా వత్తు నిర్వహించి, పట్టణ పురవీధుల గుండా 100 జెండాలను చేత పట్టుకొని పార్టీ కార్యకర్తలు, నాయకులు భారీ ఎత్తున ర్యాలీ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం. బాల నరసింహ, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు హెచ్. ఆనంద్ జి, ఛాయాదేవి, రాష్ట్ర సమితి సభ్యులు వార్ల వెంకటయ్య, కే. కేశవులు గౌడ్, జిల్లా కార్యదర్శి ఎస్ఎండి. ఫయాజ్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఈర్ల చంద్రమౌళి, పెబ్బేటి విజయుడు, ఆర్. ఇందిరమ్మ, సీనియర్ నాయకులు జి. హుస్సేనయ్య, ఆర్. రామచంద్రయ్య, జిల్లా సమితి సభ్యులు మారేడు శివశంకర్, పి. కృష్ణాజి, మర్యాద వెంకటయ్య, సూర్య శంకర్ గౌడ్, బండి లక్ష్మీపతి, వేనేపల్లి రవీందర్, జిల్లా అధ్యక్షురాలు కందూరి వెంకటమ్మ, తుమ్మల శివుడు, బోల్లెద్దుల శ్రీనివాసులు, బిజ్జా శ్రీనివాసులు, డాక్టర్ శ్రీనివాసులు, పేర్మల, గోపాల్, పులిజాల పరశురాములు, దేశమునీ ఆంజనేయులు, గోరేటి నరేష్, బలముల ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.సిటీ నాగర్‌కర్నూల్ టౌన్ కార్యదర్శి కపిలవాయి గోపీచారి, టౌన్ సహకారదర్శి కొత్త రామస్వామి, వాడాల బాలపిరు, గొర్ల సత్యం, బతుల శివశంకర్, భూపతి కుర్మయ్య తదితరులు కూడా ఈ ర్యాలీలో పాల్గొని శతాబ్ది ఉత్సవాలకు ప్రత్యేకతను చేర్చారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన సర్పంచ్ మట్ట యాదమ్మ, మట్ట వెంకటయ్య గౌడ్



**వెల్దండ, డిసెంబర్ 26 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
:వెల్దండ మండల కేంద్రంలో బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, సర్పంచ్ మట్ట యాదమ్మ, మట్ట వెంకటయ్య గౌడ్ లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు.ఈ సందర్భంగా లబ్దిదారులుగా సునపు సాయి కిరణ్, సంపంగి మంజుల, మహిముబా బేగమ్, మెహరాజ్ బేగమ్, చిమరాల లింగమయ్య, ధ్యాప మాధురి, జంగిలి వంశీ కృష్ణ, బీ. పద్మం తదితరులు చెక్కులు స్వీకరించారు.కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎర్ర శ్రీను, వార్డ్ సభ్యులు మసిగుండ్ల వెంకటేష్, గుద్దటి కిష్టాలు, మారేపల్లి శ్రీను, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు క్యాసరపు వెంకటయ్య, పుట్ట యాదయ్య, రేవల్లి దరగయ్య, కాటమొని శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# విశ్వబ్రాహ్మణ అర్చక సంఘం ఆధ్వర్యంలో ధూళికట్ట నూతన ప్రజా ప్రతినిధులకు సన్మానం



**ఎలిగేడు, డిసెంబర్ 26 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
పెద్దపల్లి నియోజకవర్గ విశ్వబ్రాహ్మణ అర్చక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ధూళికట్ట గ్రామపంచాయతీ నూతన కార్యవర్గ సభ్యులకు (సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు) వేదశీర్వచనం ఇచ్చి శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు.ఈ సందర్భంగా విశ్వబ్రాహ్మణ నియోజకవర్గ అధ్యక్షులు ఈశ్వర చారి మాట్లాడుతూ"నియోజకవర్గంలో ఎలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఉన్నా మేమే ముందుంటాం" అని తెలిపారు. వేద పండితులకు గౌరవ సర్పంచ్ మారం కొమురయ్య శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో సర్పంచ్ మారం కొమురయ్య, ఉప సర్పంచ్ మేచినేని అండాలు సత్యనారాయణరావు, వార్డు సభ్యులు, పెద్దపల్లి నియోజకవర్గ విశ్వబ్రాహ్మణ అర్చక పురోహిత సంఘం అధ్యక్షులు బ్రహ్మశ్రీ కందుకూరి ఈశ్వరాచార్యులు, గౌరవ అధ్యక్షులు బి. సత్యనారాయణ చార్యులు, కోశాధికారి వీరాచార్యులు, పి. ప్రదీప్ కుమార్, శ్రీధర్, మహేష్ శర్మ, నిఖిల్ శర్మ, సత్యనారాయణ చార్యులు తదితరులు పాల్గొన్నారు.

# హామీలపై అత్యుత్సాహమెందుకు..?

- -కాంగ్రెస్ ప్రభుత్వానికి మరో 3 ఏళ్ల గడువుంది
- -హామీల అమలుపై బీఆర్ఎస్ నేతలు వ్యాఖ్యలు సిగ్గు చేటు
- -10 ఏళ్ల పాలనలో బిఆర్ఎస్ ఇచ్చిన హామీల్లో ఎన్ని అమలయ్యాయ్
- -బీఆర్ఎస్ నేతలా ప్రజా పాలన గురించి మాట్లాడేది
- -మీ ప్రధాన ప్రతిపక్ష నాయకుడే మాట్లాడలేక ఫాంహౌస్ లో ఉంటున్నాడు
- -దమ్ముంటే అసెంబ్లీ సమావేశాలకు హాజరై మాట్లాడెలా ఒప్పించండి
- -యువజన కాంగ్రెస్ వర్ధన్నపేట మండల ఉపాధ్యక్షుడు కుల్ల యాకాంతం




**వర్ధన్నపేట, డిసెంబర్ 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

పూర్తిగా అబద్ధాలతో 10 ఏళ్లు ప్రజలను మోసం చేసిన బీ.ఆర్.ఎస్ పార్టీకి, ఆ పార్టీ నేతలు ఇంకా ఏ మాత్రం సిగ్గు లేకుండానే వ్యాఖ్యలు చేస్తున్నారని యువజన కాంగ్రెస్ వర్ధన్నపేట మండల ఉపాధ్యక్షుడు కుల్ల యాకాంతం అన్నారు. శుక్రవారం ఆయన కాంగ్రెస్ ప్రభుత్వం పై బీ.ఆర్.ఎస్ నేతలు చేస్తున్న . వ్యాఖ్యలకు కౌంటర్ ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం అబద్ధాలతో ప్రజలను మోసం చేయడమే పనిగా పెట్టుకున్న బీ.ఆర్.ఎస్ కు అసెంబ్లీ ఎన్నికల్లో బుద్ధి చెప్పి ఫాం హౌస్కే పరిమితం చేసినా బుద్ధి రాలేదని అన్నారు. అంతేగాక ఆ తర్వాత వచ్చిన పార్లమెంట్ ఎన్నికల్లో ఒక్క చోట కూడా గెలవలేకపోయినా కనీసం డిపాజిట్ రాకుండా రాష్ట్ర ప్రజలు సుస్పష్టమైన తీర్పును ఇచ్చినట్లు యాకాంతం గుర్తు చేశారు. ప్రజలు మెచ్చి కాంగ్రెస్ కు అధికారం ఇచ్చిన తర్వాత పనికిరాని వ్యాఖ్యలు చేస్తున్న ప్రతి సంధర్భంలోనూ ప్రజలు బీ.ఆర్.ఎస్ ను కోలుకోని దెబ్బ తీస్తున్న ఏ మాత్రం. సిగ్గు లేకుండా మాట్లాడుతూనే ఉన్నారని యాకాంతం అన్నారు. గత 10 ఏళ్ల పాలనలో బీ.ఆర్.ఎస్ తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీల్లో ఎన్ని హామీలు అమలు చేశారో దమ్ముంటే బహిరంగ చర్చకు సిద్ధమా ..? అని ఈ సంధర్భంగా సవాల్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యాఖ్యలు చేస్తున్న పెద్ద పెద్ద నేతలు ముందు వారికి ఏ మాత్రం తెలంగాణ ప్రాంత ప్రజల పట్ల చిత్తశుద్ధి ఉన్నా మీ పాలనలో ఇచ్చిన దళితుడిని సీఎం చేస్తానని చెప్పిన మొదటి హామీ నుండి మొదలు కోని నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి వరకు అన్ని అంశాలపై మీ తప్పిదాలను ఒప్పుకుని కాంగ్రెస్ ప్రజలు ఇచ్చిన అధికారాన్ని పూర్తి కాలం వరకు వేచి చేసి అప్పుడు మాట్లాడాలని అన్నారు. ఏ మాత్రం అవగాహన లేని నేతలు రాష్ట్ర ముఖ్యమంత్రిపై అవాకులు చెవాకులు పేలడం కాకుండా మీకు మీ పార్టీ అధినేత దగ్గర చనువు ఉంటే తెలంగాణ ప్రజల పట్ల నిజమైన చిత్తశుద్ధి ఉంటే తక్షణమే ప్రజాక్షేత్రంలోకి వచ్చి ప్రజల సమస్యలపై పోరాటం చేయాలని యాకాంతం అన్నారు. అంతేకాకుండా ఇటీవల ఆయన నీటి అంశంపై చేసిన వ్యాఖ్యలకు కట్టుబడి ఉంటే అసెంబ్లీ సమావేశాలకు హాజరై రాష్ట్ర ప్రజలకు నీటి వాటాల అంశంలో జరిగిన అన్యాయ, న్యాయాలపై వాస్తవ అంశాలను ముందుంచేందుకు అసెంబ్లీకి వచ్చి ప్రజలు ఇచ్చిన ప్రధాన ప్రతిపక్ష హోదాను ప్రజల కోసం వినియోగించాలని యాకాంతం హితవు పలికారు.

# రాజస్థాన్‌లో కంపెనీ మేనేజర్‌పై గ్యాంగ్‌రేప్

**-కంపెనీ సీఈవోతో పాటు మరో ఇద్దరి అరెస్టు**



**జైపూర్,డిసెంబర్ 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

రాజస్థాన్‌లోని ఓ కంపెనీలో మేనేజర్‌గా పనిచేస్తున్న మహిళ గ్యాంగ్ రేప్‌కు గురైంది. ఈ ఘటన ఉదయ్‌పూర్‌లో జరిగింది. ఆ కేసుతో లింకున్న ప్రైవేటు కంపెనీ సీఈవోతో పాటు మరో ఇద్దర్ని అరెస్టు చేశారు. వివరాల్లోకి వెళ్తే.. ఓ ప్రైవేటు కంపెనీలో సీఈవోగా చేస్తున్న జితేశ్ సిసోడియా.. వారం క్రితం బర్త్‌డే పార్టీ ఇచ్చాడు. ఆ పార్టీకి మహిళా మేనేజర్ కూడా హాజరైంది. ఈ కేసులో మరో మహిళా ఎగ్జిక్యూటివ్, ఆమె భర్త గౌరవ్ సిరోహి నిందితులుగా ఉన్నారు. గురువారం ముగ్గుర్ని అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచారు. నాలుగు రోజుల కస్టడీలోకి తీసుకున్నారు. బీఎన్ఎస్ చట్టంలోని సంబంధిత సెక్షన్ల కింద సుఖేర్ పోలీసు స్టేషన్‌లో కేసు బుక్ చేశారు. నిందితుల్ని రిమాండ్‌కు పంపినట్లు ఉదయ్‌పూర్ ఎస్పీ యోగేశ్ గోయల్ తెలిపారు. బర్త్‌డే పార్టీ ముగిసిన తర్వాత అతిథులు అందరూ వెళ్లిపోయారని, అయితే మహిళా ఎగ్జిక్యూటివ్ .. లేడీ మేనేజర్‌ను ఇంటి వద్ద డ్రాప్ చేస్తానని చెప్పింది. కారులో బాధిత మేనేజర్‌తో పాటు సిసోడియా,సిరోహి ఉన్నారు. దారిలో ఓ చోట ఆగి సిగరెట్లు కొన్నారని, ఆ సిగరేట్ తాగిన తర్వాత స్పృహ కోల్పోయినట్లు మేనేజర్ చెప్పింది. మరుసటి రోజు మళ్లీ నిద్ర లేచినట్లు పేర్కొన్నది. అయితే తనపై లైంగిక దాడి జరిగినట్లు అప్పుడు గుర్తించినట్లు ఆమె తెలిపింది.

# బ్రహ్మోస్ క్షిపణులకు ఎంతో డిమాండ్

**- కేంద్రమంత్రి జితేంద్రసింగ్**




**తిరుపతి, డిసెంబర్ 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

దశాబ్ద కాలంగా స్టార్టప్‌లలో భారత్ దూసుకెళ్తోందని కేంద్రమంత్రి జితేంద్రసింగ్ అన్నారు. స్పేస్ ఎకానమీలో 8వ స్థానానికి చేరుకున్నామని చెప్పారు. ఐటీ, టెలికాం రంగాల్లో పెట్టుబడులను సరళతరం చేసినట్లు వివరించారు. తిరుపతి భారతీయ విజ్ఞాన సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. 'గ్లోబల్ ఇన్నోవేషన్ ఇండెక్స్‌లో 81వ ర్యాంక్ నుంచి 38వ ర్యాంక్‌కు చేరుకున్నాం. చంద్రుడిపై ప్రయోగాల్లో భారత్ ఘన విజయాలు సాధించింది. రక్షణరంగ ఎగుమతుల్లో గణనీయ వృద్ధి సాధించాం. మన బ్రహ్మోస్ క్షిపణులకు ఇప్పుడు ప్రపంచంలో ఎంతో డిమాండ్ ఉంది. ప్రపంచానికి కొవిడ్ వ్యాక్సిన్లు అత్యధికంగా ఎగుమతి చేసిన దేశం భారత్. శాస్త్ర, సాంకేతిక రంగాలకు మోదీ హయాంలో బ్జడెట్ పెరిగింది. అంతరిక్ష రంగంలో ప్రైవేటు పెట్టుబడులను కూడా ప్రోత్సహిస్తున్నాం. కీలక ఖనిజాల విషయంలో ప్రైవేటు సంస్థలకూ అనుమతి ఇస్తున్నాం'అని జితేంద్రసింగ్ తెలిపారు.

# కేరళలో చరిత్ర సృష్టించిన బీజేపీ

**తిరువనంతపురం మేయర్‌గా వీవీ రాజేశ్**



**తిరువనంతపురం డిసెంబర్ 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

కేరళలో బీజేపీ చరిత్ర సృష్టించింది. తిరువనంతపురం మేయర్‌గా బీజేపీ నేత వీవీ రాజేశ్ ప్రమాణ స్వీకారం చేశారు. మేయర్‌గా ఎన్నికైన తర్వాత రాజేశ్ మాట్లాడుతూ కలిసికట్టుగా ముందుకు వెళ్తామన్నారు. అన్ని 101 వార్డుల్లో అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు చెప్పారు. ఓ అభివృద్ధి చెందిన నగరంగా తిరువనంతపురం మారుతుందన్నారు. ఇది చరిత్రాత్మక సందర్భం అని, ఇది కేరళ రాజకీయాల్లో మార్పు తెస్తుందని, తిరువనంతపురంలో జరిగిన మార్పు.. యావత్ రాష్ట్రాన్ని మార్చేస్తుందని భావిస్తున్నట్లు చెప్పారు.ూాసజవతీఅంవఎవత్కేరళలో బీజేపీ ప్రాబల్యం తక్కువే. బీజేపీ రాష్ట్ర కార్యదర్శిగా ఉన్న వీవీ రాజేశ్.. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కొడుంగనూరు వార్డు కౌన్సిలర్‌గా గెలిచారు. ఆ విక్టరీతో ఇప్పుడు ఆయన తిరువనంతపురం మేయర్‌గా మారారు. మరో ఆరు నెలల్లో కేరళలో అసెంబ్లీ ఎన్నికలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో రాజేశ్‌కు కీలక బాధ్యతలు దక్కాయి. 2016లో నీమమ్ సీటు నుంచి బీజేపీ అభ్యర్థిగా రాజాగోపాల్ గెలిచారు. ఆ తర్వాత 2024లో త్రిసూరు నుంచి సురేశ్ గోపి విజయం సాధించారు.మేయర్ రేసులో రాజేశ్‌కు 51 ఓట్లు పడ్డాయి. తిరువనంతపురం మున్సిపాల్టీలో మొత్తం 100 మంది సభ్యులు ఉన్నారు. సీపీఎంకు చెందిన ఆర్పీ శివాజీకి 29, కాంగ్రెస్ అభ్యర్థి కేఎస్ శబరినాథన్‌కు 19 ఓట్లు పోలయ్యాయి. ఓ ఇండిపెండెంట్ అభ్యర్థి గైర్హాజరు అయ్యారు. రెండో స్వతంత్ర్య కౌన్సిలర్ పీ రాధాకృష్ణన్ ఓటు విజయంలో కీలకంగా మారింది. డిసెంబర్ 9వ తేదీన జరిగిన వార్డు ఎన్నికల్లో బీజేపీకి 50 సీట్లు దక్కాయి.

# పాకిస్తాన్‌లో 20లక్షలకుపైగా ఆఫ్ఘన్ శరణార్థులు

**ఇస్లామాబాద్ డిసెంబర్ 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

20 లక్షలకు (రెండు మిలియన్లు) పైగా ఆఫ్ఘన్ శరణార్థులు ఇప్పటికీ పాకిస్థాన్‌లో నివసిస్తున్నారని ఐక్యరాజ్యసమితి శరణార్థుల సంస్థ (యుఎన్‌హెచ్‌సిఆర్) పేర్కొంది. 2025లో సుమారు పదిలక్షల మంది తమ దేశానికి తిరిగివెళ్లినప్పటికీ.. 20 లక్షల మంది శరణార్థులు నివసిస్తున్నారని తెలిపింది. చమన్, టోర్ఖం, బరబ్చా సరిహద్దుల నుండి వెళ్లిన 37,899మందితో కలిపి మొత్తంగా ఒక్క నవంబర్‌లోనే 1,71,055 మంది ఆఫ్ఘన్లు తమ దేశానికి వెళ్లారని వెల్లడించింది. అలాగే నవంబర్‌లో యుఎన్‌హెచ్‌సిఆర్‌కి చెందిన కేంద్రాల ద్వారా 31,500 కంటే ఎక్కువ ఆఫ్ఘన్ ప్రూఫ్ ఆఫ్ రిజిస్ట్రేషన్ కార్డ్స్ (పిఒఆర్ఎస్) కార్డుదారులను ఆఫ్ఘనిస్తాన్‌కు పంపారని తెలిపింది. నవంబర్‌లో పాకిస్థాన్-ఆఫ్ఘనిస్తాన్‌ల మధ్య నెలకొన్న సరిహద్దు వివాదాలతో.. మానవతాసాయానికి అంతరాయం ఏర్పడిందని, సరిహద్దుల్లో ఆంక్షలు విధించడంతో పాటు చమన్ సరిహద్దు ప్రాంతం నుండి యుఎన్ సంస్థలను తాత్కాలికంగా తరలించినట్లు తెలిపింది.

# కడ్తాల్ మహేశ్వర మహా పిరమిడ్‌లో పత్రీజీ ధ్యాన మహాయాగం..







**కడ్తాల్, డిసెంబర్ 26 ( నీలగిరి ఎక్స్ ప్రెస్) :**
పత్రీజీ ధ్యాన మహాయాగంలో నిర్వహిస్తున్న రూరల్ మాస్టర్స్ కార్యక్రమంలో తెలంగాణ జోగులాంభ గద్వాల్ జిల్లా ఉధండా పురం కు చెందిన పిరమిడ్ మాస్టర్ ప్రసంగ్యీ సందేశం ఇచ్చారు. ఏదైనా సాధించగలమన్న సత్యాన్ని తెలుసుకొని తాను ధ్యానమార్గంలోకి వచ్చానని తెలిపారు. తాను గతంలో తాగుడికి బానిస అయ్యానని, తన జీవితం అంతా ఆగమ్యగోచరంగా ఉండేదని, అయితే తన దురలవాట్లన్నీ ధ్యానమనే ఆయుధంతో ఖండించి కొత్త జీవితాన్ని ప్రారంభించానని తెలిపారు. ప్రస్తుతం తన సొంత ఆటోలో తిరుగుతూ విస్తృతంగా ధ్యానం, శాకాహార ప్రచారం చేస్తున్నాని వెల్లడించారు. ప్రతి ఒక్కరూ ధ్యాన మార్గంలోకి రావాలని కోరారు. ఈ సందర్భంగా ధ్యానం. శాకాహార గీతాలను అద్భుతంగా ఆలపించి అందరినీ ఆలరించారు

**ప్యానెల్ డిస్కషన్స్..**
పత్రీజీ ధ్యాన మహాయాగంలో ఆరోవ రోజు నిర్వహించిన ప్యానెల్ డిస్కషన్ లో ఫ్రీవిల్ వర్స్ స్ ఫ్రీ డెస్టినేషన్ అనే అంశం గురించి చర్చా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పిరమిడ్ మాస్టర్లు రామారాజు, భీమినేని వంశి, మునిబాబు, అల్లాభక్షి, వెంకట్రామయ్యల, డాక్టర్ బలరాం ప్రతాప్ లు పాల్గొన్నారు. హొస్ట్ గా మాస్టర్ శ్రీధర్ వ్యవహరించారు. ఈ సందర్భంగా భీమినేని వంశికిరణ్ మాట్లాడుతూ ఫ్రీవిల్, ఫ్రీ డెస్టినేషన్ రెండు పరస్పరాధితాలు అని తెలియజేసారు. ఫ్రీ విల్ జోన్ అధ్భుతమైనదని, అయితే స్వేచ్ఛ కూడా ఓ పరిధిలో ఇవ్వబడుతుందని, దీని గురించి ఎవరికి వారు ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచించారు. అల్లాభక్షి మాట్లాడుతూ ఫ్రీవిల్ అనేది ఒకే నాణానికి ఉన్న రెండు ముఖాలులాంటివని అన్నారు. ఫ్రీవిల్ అయిన, డెస్టినీ అయినా రెండు కూడా ఆలోచనలేనని తెలిపారు. ఫ్రీవిల్ అంటే విచ్చలవిడిగా జీవించడం కాదన్నారు. ధర్మబద్దంగా నడిచినప్పుడు ఫ్రీవిల్లే విధిగా మారుతుందని తెలిపారు .మన విధిరాతను మార్చుకోవడానికే భూమిపైకి వచ్చామని మునిబాబు వెల్లడించారు.

**ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు..**
ధ్యాన మహాయాగంలో తిరపుతి జిల్లా పుత్తూరులోని త్రినేత్ర పిరమిడ్ మాస్టర్లు ఎంతో అద్భుతంగా కోలాటం నృత్యం ప్రదర్శించి ధ్యానులను ఉర్రూతలూగించారు. వైజాగ్ కు చెందిన మాస్టర్లు రమణీ బృందం శ్రావ్యంగా ధ్యాన, శాకాహారం,ఆధ్యాత్మిక పాటలు పాడి ధ్యానులకు చక్కటి వినోదాన్ని అందించారు. భారతీయ నాటరాజ నృత్య నిలయానికి చెందిన చిన్నారి జెస్మిత చక్కగా హావభావాలు పలుకుతూ ఎంతో చక్కగా కూచిపూడి నృత్యం చేసి ధ్యానులను అలరించారు.

**ఫ్లూట్ గణేష్ సంగీత నాధ ధ్యానం..**
పత్రీజీ ధ్యాన మహాయాగంలో ప్రతి రోజు మధ్యాహ్నం మూడు గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సంగీత నాధ ధ్యానం నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో వేణు విద్వాన్ ఫ్లూట్ గణేష్ బృందం అధ్భుతంగా వేణునాధ సంగీత నాధ ధ్యానం నిర్వహించి ధ్యానులను ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ధ్యానులు పాల్గొని రెండు గంటల పాటు ఎంతో శ్రద్దగా ధ్యాన సాధన చేసి ఎంతో మనశాంతిని, ఆనందాన్ని పొందారు.

## స్పోర్ట్స్

# షఫాలీ విధ్వంసం..
## హ్యాట్రిక్ విజయాలతో సిరీస్ గెలుపొందిన టీమిండియా..!

వరల్డ్ ఛాంపియన్ భారత జట్టు స్వదేశంలో తొలి సిరీస్ పట్టేసింది. ఓపెనర్ షఫాలీ వర్మ(79 నాటౌట్) విధ్వంసక అర్ధ శతకంతో చెలరేగగా.. మూడో టీ20లోనూ భారీ విజయంతో సిరీస్ పట్టేసింది. ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో ఆతిథ్య జట్టుకు కనీస పోటీ ఇవ్వలేకపోతున్న లంక త్రివేంద్రంలోనూ చతికిలపడింది. రేణుకా సింగ్(4-21)తో నిప్పులు చెరగగా.. స్వల్ప ఛేదనలో షఫాలీ ఉప్పెనలా విరుచుకుపడింది. అంతే.. 13.2 ఓవర్లలోనే విక్టరీ కొట్టిన భారత్.. మరో రెండు మ్యాచ్‌లుండగానే సిరీస్ పట్టేసింది.స్వదేశంలో ఇటీవలే వన్డే ప్రపంచకప్‌తో చరిత్ర సృష్టించిన హర్మన్‌ప్రీత్ బృందం.. పొట్టి సిరీస్‌ను కైవసం చేసుకుంది. త్రివేంద్రంలో శుక్రవారం శ్రీలంకను 112కే కట్టడి చేసిన టీమిండియా.. స్వల్ప లక్ష్యాన్ని ఉఫ్‌మనిపించింది. ఓపెనర్ షఫాలీ వర్మ(79 నాటౌట్) సుడిగాలిలా చెలరేగి బౌండరీల మోతతో లక్ష్యాన్ని మంచులా కరిగించింది. స్మృతి మంధాన(1), జెమీమా రోడ్రిగ్స్(9)లు విఫలమైనా.. దూకుడే మంత్రగా ఆడిన లేడీ సెహ్వాగ్ 24 బంతుల్లోనే సెంచరీ కొట్టింది.హాఫ్ సెంచరీ తర్వాత కూడా అదే దూకుడు కనబరిచింది. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్(21 నాటౌట్)తో



కలిసి జట్టుకు భారీ విజయాన్ని అందించింది. ఈ గెలుపుతో టీ20ల్లో అత్యధిక విజయాలతో ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ మేగ్ లానింగ్ పేరిట ఉన్న రికార్డును హర్మన్‌ప్రీత్ బ్రేక్ చేసింది. 77 విజయాలతో లానింగ్‌ను ఇండియన్ స్కిప్పర్ వెనక్కి నెట్టేసింది.వరుసగా రెండు మ్యాచుల్లో ఓడిన శ్రీలంక చావోరేవో పోరులోనూ చిన్న స్కోర్‌కే పరిమితమైంది. టాస్ ఓడిన ఆ జట్టు ఇన్నింగ్స్‌ను దూకుడుగానే ఆరంభించింది. ఓపెనర్ హాసిని పెరీరా( హాసిని పెరీరా(25) బౌండరీలతో చెలేరగడంతో స్కోర్ దాటింది. అయితే.. దీప్తి శర్మ(3-18) ఓవర్లో చమరి ఆటపట్టు(3)ను ఔట్ చేసి దీప్తి శర్మ తొలి బ్రేకిచ్చింది. ఆ తర్వాత ఆరో ఓవర్లో రేణుకా సింగ్(4-21) పెరారీతో పాటు డేంజరస్ హర్షిత సమరవిక్రమ(2)లను వెనక్కి పంపింది. దాంతో.. 32కే లంక మూడు బిగ్ వికెట్లు కోల్పోయి ఒత్తిడిలో కూరుకుపోయింది.

**దులానీ మెరుపులతో..**
కీలక బ్యాటర్లు ఔట్ కావడంతో కష్టాల్లో పడిన లంకను ఇమేశా దులానీ (27) ఆదుకుంది. అయితే.. ఆమెతో కలిసి భాగస్వామ్యంతో జట్టును ఆదుకోవాలనుకున్న నీలాక్షి డిసిల్వా(4)ని రేణుక ఎల్బీగా పెవిలియన్ చేర్చింది. దాంతో.. 10 ఓవర్లకు లంక స్కోర్. 45-4. క్రాంతి గౌడ్, దీప్తి ఓవర్లో ఫ్రంట్‌ఫుట్‌లోఁడ స్వీప్ షాట్లతో విరుచుకుపడిన దులానీ.. కవిశ దిల్హరి(20)తో కలిసి స్కోర్ బోర్డును ఉరికించింది. 26 బంతుల్లో 40 రన్స్ పిండుకున్న ఈ ద్వయ్నా దీప్తి విడదీసింది. సిక్సర్‌కు యత్నించిన దిల్హరి బౌండరీ వద్ద అమన్‌జోత్ చేతికి చిక్కడంతో 85 వద్ద ఐదో వికెట్ పడింది. కాసేపటికే దులానీని రేణుక వెనక్కి పంపగా లంక స్కోర్ నెమ్మదించింది. ఆఖర్లో కుశాని నుత్యంగన(19 నాటౌట్) మెరుపులతో ఆటపట్టు బృందం నిర్ణీత ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 112 రన్స్ చేయగలిగింది.

# జనవరి 9 నుంచి మహిళా ప్రీమియర్ లీగ్ 2026 ప్రారంభం

మహిళా క్రికెట్ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న మహిళా ప్రీమియర్ లీగ్ 2026 సీజన్ షెడ్యూల్ ఖరారైంది. భారత మహిళల జట్టు వరల్డ్ కప్ గెలిచిన ఉత్సాహంలో ఉన్న నేపథ్యంలో ఈసారి డబ్ల్యూపీఎల్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. జనవరి 9 నుంచి ప్రారంభం కానున్న ఈ లీగ్.. ఫిబ్రవరి 5న జరిగే టీ20 వరల్డ్ కప్‌కు ముందు ముగియనుంది.బీసీసీఐ ఈ సీజన్ కోసం అధికారిక టికెటింగ్ పార్ట్నర్‌గా డిస్ట్రిక్ట్ యాప్‌ను ప్రకటించింది. నేడు (డిసెంబర్ 26) సాయంత్రం 6 గంటల నుంచి ఆన్‌లైన్ టికెట్ల విక్రయాలు మొదలవుతాయి. డబ్ల్యూపీఎల్ అధికారిక వెబ్‌సైట్ ద్వారా లేదా జొమాటో కు చెందిన 'డిస్ట్రిక్ట్ యాప్' డౌన్‌లోడ్ చేసుకుని టికెట్లు బుక్ చేసుకోవచ్చు. టికెట్ల ధరల వివరాలను త్వరలోనే వెల్లడించనున్నారు.ఈ



సీజన్ మొదటి మ్యాచ్‌లోనే పాత ప్రత్యర్థులు తలపడబోతున్నారు. డిఫెండింగ్ ఛాంపియన్ ముంబై ఇండియన్స్ , మాజీ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మధ్య జనవరి 9న తొలి మ్యాచ్ జరగనుంది.డబ్ల్యూపీఎల్ 2026 రెండు దశల్లో, రెండు వేదికలపై జరగనుంది. మొదటి దశ (నవీ ముంబై): డీవై పాటిల్ స్టేడియంలో జనవరి 9 నుంచి 17 వరకు మొత్తం 11 మ్యాచ్‌లు జరుగుతాయి. రెండో దశ (వడోదర): వడోదరలోని బీసీఏ (దీజూా) స్టేడియంలో మిగిలిన 11 మ్యాచ్‌లతో పాటు ప్లేఆఫ్స్, ఫైనల్ మ్యాచ్ జరుగుతుంది. డబ్ల్యూపీఎల్ చరిత్రలో ఇప్పటివరకు ముంబై ఇండియన్స్ రెండుసార్లు ట్రోఫీని గెలుచుకోగా.. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఒకసారి టైటిల్ సాధించింది. ఢిల్లీ క్యాపిటల్స్ మూడుసార్లు ఫైనల్ చేరినా రన్నరప్‌గానే నిలిచింది. ఈసారి ఎలాగైనా కప్పు కొట్టాలని ఢిల్లీ, యూపీ, గుజరాత్ జట్లు పట్టుదలతో ఉన్నాయి.....

# కోహ్లీ ఖాతాలో మరో మైలురాయి..
## ఆస్ట్రేలియా దిగ్గజం 'ఆల్‌టైమ్ రికార్డు' గల్లంతు..!



వన్డే ఫార్మాట్లో రారాజుగా వెలుగొందుతున్న విరాట్ కోహ్లీ వరుసగా రికార్డులను బ్రేక్ చేస్తున్నాడు. సిడ్నీ వన్డేలో అర్ధ శతకంతో మొదలైన విరాట్ పరుగుల ప్రవాహం అవిఘ్నంగా కొనసాగుతోంది. బీసీసీఐ కోరిక మేరకు విజయ్ హజారే ట్రోఫీ లోనూ ఆడుతున్న కింగ్ కోహ్లీ.. అక్కడా రికార్డుల దుమ్ము దులుపుతున్నాడు. తొలి మ్యాచ్‌లోనే శతకంతో రెచ్చిపోయిన భారత స్టార్.. గుజరాత్‌పై అర్ధ శతకంతో మరో రికార్డు పట్టేశాడు. లిస్ట్ ఏ క్రికెట్‌లో అత్యధిక సగటు నమోదు చేశాడు.టీవల కాలంలో సూపర్ ఫామ్ కొనసాగిస్తున్న కోహ్లీ విజయ్ హజారే ట్రోఫీతో తడాఖా చూపిస్తున్నాడు. వచ్చే ప్రపంచకప్ లక్ష్యంగా పదిహేనేళ్ల తర్వాత ఈ లీగ్‌లో ఆడుతున్న అతడు.. విధ్వంసక ఆటతో అందర్నీ ఫిదా చేస్తున్నాడు. శుక్రవారం గుజరాత్‌పై హాఫ్ సెంచరీతో కదం తొక్కిన విరాట్ మళ్లీ వంద కొట్టేలా కనిపించాడు. కానీ, 77 పరుగుల వద్ద వెనుదిరిగాడు. అయినా సరే.. అత్యధిక సగటుతో ఆస్ట్రేలియా మాజీ ఫినిషర్ మైఖేల్ బెవాన్ పేరిట ఉన్న ఆల్‌టైమ్ రికార్డును దాటేశాడు.'నాటౌట్ కింగ్'గా పేరొందిన బెవాన్ సగటు లిస్ట్ ఏ క్రికెట్‌లో 57.86 కాగా.. కోహ్లీ 57.87తో అతడిని అధిగమించాడు. లిస్ట్ ఏలో సచిన్ టెండూల్కర్ రికార్డును బద్దలు కొడుతూ అత్యల్ప మ్యాచుల్లోనే 16 వేల క్లబ్‌లో చేరాడు విరాట్. ప్రస్తుతం 343 మ్యాచుల్లో 57.60 సగటుతో 16,130 రన్స్ బాదాడు. ఇందులో 58 సెంచరీలు, 84 అర్ధ శతకాలు ఉన్నాయి.